www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి YADADRI BHUVANAGIRI | సంపుటి: 1 VOLUME : 1 | సంచిక: 317 ISSUE : 317 | సోమవారం, 13 ఏప్రిల్, 2026 MONDAY, APRIL 13, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8 PAGES : 8 | వెల: 5-00 RS : 5-00

## 75.34 శాతం ఉత్తీర్ణత

- ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఉత్తీర్ణత శాతమిది
- గత మూడేళ్లలో ఇదే అత్యధికం
- ప్రథమ సంవత్సరంలో 66.20 శాతం విద్యార్థులు పాస్
- ఫలితాలు విడుదలచేసిన ప్రభుత్వ సలహాదారు కేకే
- నేటి నుంచి రీవాల్యుయేషన్ దరఖాస్తుల స్వీకరణ
- మే 13 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

2 లో..



# చర్చలు విఫలం

- అమెరికా-ఇరాన్ మధ్య కుదరని శాంతి ఒప్పందం
- ఇస్లామాబాద్‌లో 21 గంటల పాటు సాగిన మంతనాలు
- బెస్ట్ ఆఫర్ ఇచ్చినా ఇరాన్ అంగీకరించలేదన్న వాన్స్
- అమెరికావి అసంబద్ధ డిమాండ్లని ఇరాన్ నాయకత్వం ఆగ్రహం

**ఇస్లామాబాద్:** పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్ వేదికగా అమెరికా, ఇరాన్ మధ్య జరిగిన చర్చలు విఫలమయ్యాయి. 21 గంటలపాటు సుదీర్ఘంగా చర్చలు సాగినప్పటికీ, శాంతి ఒప్పందంపై ఇరుపక్షాలు ఏకాభిప్రాయానికి రాలేకపోయాయి. దీంతో ఇటీవల కుదిరిన రెండు వారాల తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం భవితవ్యం ప్రమాదంలో పడింది. చర్చలు విఫలం కావడానికి కారణం మీరంటే మీరేనంటూ ఇరుపక్షాలు పరస్పరం నిందించుకున్నాయి. యు టద్ధం ముగింపునకు తుది, అద్భుత ఆఫర్‌ను అమెరికా అందించినప్పటికీ, ఇరాన్ అంగీకరించలేదని అమెరికా బృందానికి నేతృత్వం వహించిన ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ పేర్కొన్నారు. అమెరికా వల్లే చర్చలు విఫలమయ్యాయని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ బకర్ ఘాలిబఫ్ విమర్శించారు. మా విశ్వాసాన్ని పొందడంలో అమెరికా విఫలమైందని పేర్కొన్నారు. అమెరికా అసంబద్ధ, చట్టవిరుద్ధ డిమాండ్‌లు చేసిందని ఇరాన్ విదేశాంగ శాఖ ఆరోపించింది. చర్చలు విఫలం కావడంతో హొర్ముజ్ తెరుచుకోవడంపై సందిగ్ధత ఏర్పడింది. ఇరాన్‌పై మళ్లీ అమెరికా దాడులకు దిగుతుందా అన్నదానిపైనా స్పష్టత లేదు. చర్చల అనంతరం ఇస్లామాబాద్ నుంచి అమెరికాకు బయలుదేరే ముందు వాన్స్ మీడియాతో మాట్లాడుతూ.. 'ఇరానియన్లతో 21 గంటలపాటు విస్తృత చర్చలు జరిపాం. అది గుడ్‌న్యూస్. బ్యాడ్ న్యూస్ ఏంటంటే, మేం ఒప్పందానికి రాలేకపోయాం. ఇది అమెరికా కంటే ఇరాన్‌కే ఎక్కువ బ్యాడ్ న్యూస్' అని పేర్కొన్నారు. ఇరాన్‌కు బెస్ట్ డీల్‌ను ఆఫర్ చేశామని, కానీ ఇరాన్ అంగీకరించలేదని చెప్పారు. 'ఎలాంటి ఒప్పందం కుదుర్చుకోకుండానే మేం అమెరికాకు తిరిగి వెళ్లిపోతున్నాం. మా రెడ్‌లైన్స్ ఏంటో వారికి స్పష్టంగా చెప్పాం' అని వాన్స్ పేర్కొన్నారు. అణ్వాయుధం తయారు చేయకూడదు అన్న షరతుతో పాటు తమ ఇతర డిమాండ్లకు ఇరాన్ అంగీకారం తెలుపలేదని చెప్పారు. భవిష్యత్తులో ఇరాన్ అణ్వాయుధాలను సమకూర్చుకోవడానికి కానీ, తయారు చేయడానికి కానీ ప్రయత్నించకుండా ఉంటామనే స్పష్టమైన హామీని అమెరికా కోరుకుంటున్నదని పేర్కొన్నారు. 'అమెరికా అధ్యక్షుడి ప్రథమ లక్ష్యం అదే. ఈ చర్చల ద్వారా దాన్ని సాధించేందుకు ప్రయత్నించాం' అని వాన్స్ తెలిపారు. 1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత అమెరికా, ఇరాన్ మధ్య ఉన్నతస్థాయి ప్రత్యక్ష చర్చలు జరగడం ఇదే మొదటిసారి. అమెరికా ప్రతినిధి బృందంలో ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, ట్రంప్ అల్లుడు జేరేడ్ కుష్నర్ ఉన్నారు. ఇరాన్ ప్రతినిధి బృందంలో పార్లమెంటరీ మిగతా 2లో..

# ఇక హార్మ్యూజ్‌ను దిగ్బంధిస్తాం

- అన్ని నౌకలు స్వేచ్ఛగా వెళ్లాలి.. లేదంటే ఒక్కటి కూడా దాటొద్దు
- దిగ్బంధించాలని నౌకా దళాన్ని ఆదేశించా..సీమైన్స్ తొలగింపు మొదలైంది
- మరికొన్ని దేశాలూ కలిసి వస్తున్నాయి.. రాకపోకలకు మేమే అనుమతిస్తాం
- ఇరాన్‌ను అక్రమ దోపిడీకి పాల్పడనివ్వం.. టోల్ కట్టే నౌకల్ని తనిఖీ చేస్తాం
- అణు కార్యక్రమంపై ఇరాన్ తీరుతోనే చర్చల్లో ప్రతిష్టంభన
- భారీ దాడికి సిద్ధం.. సరైన సమయంలో మిగిలిన పని పూర్తి చేస్తాం: ట్రంప్
- హోర్ముజ్‌లోకి వస్తే సుడిగుండంలో చిక్కినట్టే!: ఐఆర్‌జీసీ




**వాషింగ్టన్:** ఇస్లామాబాద్ వేదికగా జరిగిన శాంతి చర్చలు విఫలం కావడంతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అగ్గిమీద గుగ్గిలమయ్యారు. హోర్ముజ్ జలసంధిని అడ్డుపెట్టుకుని ఇరాన్ ప్రపంచ దేశాలను ఇబ్బందిపెడుతోందని మండిపడ్డారు. హోర్ముజ్ జలసంధిని తామే దిగ్బంధిస్తామని ప్రకటించారు. ఇరాన్‌కు చమురు ఆదాయం రాకుండా, హోర్ముజ్‌లో టోల్ వసూలు చేయకుండా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. అయితే హోర్ముజ్ నుంచి అన్ని నౌకలు స్వేచ్ఛగా వెళ్లాలని, లేకుంటే ఒక్కటి కూడా జలసంధి దాటొద్దని వ్యాఖ్యానించారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని వదులుకోకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని.. ఒక్క రోజులో ఇరాన్‌ను సర్వనాశనం చేస్తామని హెచ్చరించారు. ఈ మేరకు ట్రూత్ సోషల్‌లో, ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇస్లామాబాద్ చర్చల్లో చాలా అంశాల్లో పురోగతి కనిపించిందని ట్రంప్ చెప్పారు. కానీ అణు కార్యక్రమం అంశంలో మాత్రం చిక్కుముడి పడిందని పేర్కొన్నారు. ''ఒకరకంగా చెప్పాలంటే మా సైనిక చర్యను కొనసాగించడం కంటే.. చర్చల్లో పలు అంశాలపై కుదిరిన సమ్మతి చాలా మంచిది. కానీ అణుశక్తి వంటి ప్రమాదకర సామర్థ్యం ఇరాన్ వంటి అస్థిరమైన, అంచనాలకు భిన్నంగా వ్యవహరించే దేశం చేతిలో ఉండకూడదు. ఇరాన్ తన అణు లక్ష్యాలను వదులుకోవడానికి సిద్ధంగా లేదు. ఇరాన్ ప్రతినిధులైన మొహమ్మద్ బఘర్ గలీబఫ్, అబ్బాస్ అరాగ్చీ, అలీ బఘేరీలతో అమెరికా ప్రతినిధులు ఎంతో గౌరవంతో, స్నేహపూర్వకంగా వ్యవహరించారు. కానీ ముఖ్యమైన అంశంపై ఇరాన్ ప్రతినిధులు ఏమాత్రం వెనక్కి తగ్గలేదు. నేను ముందు నుంచీ చెబుతున్నట్టుగానే ఇరాన్‌ను ఎన్నటికీ అణ్వాయుధాన్ని పొందనివ్వం'' అని ట్రంప్ పేర్కొన్నారు. మొత్తం మిగతా 2లో..

# కలిసి రండి

- మహిళా రిజర్వేషన్ల అమలులో భాగస్వాములు కండి
- భవిష్యత్ తరాల పట్ల మన బాధ్యతను చాటుకుందాం
- పార్లమెంటులోని అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లకూ ప్రధాని మోదీ లేఖ
- 2023లోనే ఆ చట్టం.. 30 నెలల తర్వాత గుర్తొచ్చిందా?
- నియోజకవర్గాల పునర్విభజన, ఇతర వివరాలపై స్పష్టత లేకుండా.. ఈ చట్టంపై అర్థవంతమైన చర్చ అసాధ్యం
- డీలిమిటేషన్‌పై చర్చకు ఏప్రిల్ 29 తర్వాత అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయండి..
- మోదీకి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే లేఖ



**న్యూఢిల్లీ:** మహిళా రిజర్వేషన్ల అమలు కోసం చట్ట సవరణను ఆమోదించే చరిత్రాత్మక ఘట్టంలో.. అందరూ ఏకతాటిపైకి వచ్చి భాగస్వాములు కావాలని పార్లమెంటు ఉభయసభల్లోని అన్ని రాజకీయ పక్షాలకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఇది కేవలం ఒక పార్టీకో, వ్యక్తికో సంబంధించిన అంశం కాదని, ఇది మన మహిళా లోకం పట్ల, భవిష్యత్ తరాల పట్ల మన బాధ్యతను చాటుకునే సమయమని అన్నారు. నారీ శక్తిని, 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలను నిజం చేస్తూ పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ల చట్ట సవరణను ఏకతాటిపైకి వచ్చి ఆమోదిస్తారని తాను నమ్ముతున్నానని మోదీ పేర్కొన్నారు. 'నారీ శక్తి వందన్ అధినియం' (మహిళా రిజర్వేషన్ చట్టం) అమలుపై చర్చించేందుకు ఏప్రిల్ 16 నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆయన ఉభయసభలలోని అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లకూ లేఖ రాశారు. ఈ ప్రత్యేక సమావేశాలు భారత ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని ప్రధాని తన లేఖలో ఆకాంక్షించారు. ''అభివృద్ధి చెందిన భారత్‌ను ఆవిష్కరించడంలో మహిళల పాత్ర ఎంతో కీలకం. అంతరిక్షం నుంచి క్రీడల వరకూ, సాయుధ దళాల నుంచి స్టార్టప్‌ల వరకూ ప్రతి రంగంలో దేశ ఆడబిడ్డలు తమ సత్తా చాటుతున్నారు. ఇప్పుడు రాజకీయాల్లోనూ వారి ప్రాతినిధ్యం పెరగాల్సిన సమయం వచ్చింది. 2029 లోక్‌సభ, శాసనసభల అసెంబ్లీ ఎన్నికలు మహిళా రిజర్వేషన్లతోనే నిర్వహించడం చాలా ముఖ్యం. ఇది మన ప్రజాస్వామ్య వ్యవస్థలో కొత్త శక్తిని నింపుతుంది. పాలనలో మహిళల ప్రాతినిధ్యాన్ని నిర్ధారిస్తుంది'' అని ప్రధాని పేర్కొన్నారు. 2023లో పార్లమెంట్‌లో అన్ని పార్టీలూ ఏకగ్రీవంగా మహిళా రిజర్వేషన్ల చట్టానికి మద్దతు తెలపడం ఒక చిరస్మరణీయ ఘట్టమని గుర్తుచేశారు. మహిళా కోటా అమలుపై గత కొంతకాలంగా రాజ్యాంగ నిపుణులతో, వివిధ రాజకీయ పక్షాలతో సంప్రదింపులు జరపగా.. ఈ చట్టాన్ని వీలైనంత త్వరగా అమలు చేయాలనే విస్తృత ఏకాభిప్రాయం వ్యక్తమైందని తెలిపారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని దాని అసలు స్ఫూర్తితో అమలు చేసే సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు. ఇందుకు సహకరించే పార్లమెంటు సభ్యులు ఈ మిగతా 2లో..



సామాజిక ఉద్యమాలకు మార్గదర్శి, సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు. అణగారిన వర్గాల సామాజిక న్యాయం, మహిళా విద్య కోసం వారు చేసిన విశేష కృషి అందరికీ మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. సామాజిక సాధికారత కోసం పూలే గారి స్ఫూర్తితో తెలంగాణలో సమగ్ర కుల గణన, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ వంటి అనేక నిర్ణయాలు తీసుకుని ప్రభుత్వం ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి గారు గుర్తుచేశారు.

# అగ్రిమెంట్ చేసుకోవాల్సిందే

- ఆ తర్వాతే బరాజ్‌ల పునరుద్ధరణ
- ప్రభుత్వానికి తేల్చిచెప్పిన ఏజెన్సీలు
- పనులు వేగవంతం చేయాలి
- మంత్రి ఉత్తమ్‌కుమార్



**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్12:** 'కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల పునరుద్ధరణ పనులకు సంబంధించి ప్రత్యేకంగా మరోసారి ఒప్పందాలు చేసుకోవాల్సిందే. ఆ తర్వాతే పనులపై ముందుకెళ్తాం' అని రాష్ట్ర ప్రభుత్వానికి నిర్మాణ ఏజెన్సీలు మరోసారి తేల్చిచెప్పాయి. అందుకు సర్కార్ సైతం సూత్రప్రాయంగా అంగీకరించినట్టు తెలుస్తున్నది. బరాజ్‌ల పునరుద్ధరణ అంశాలపై కొంతకాలంగా నిర్మాణ ఏజెన్సీలు, ప్రభుత్వానికి మధ్య ఏకాభిప్రాయం లేకుండాపోయింది. బరాజ్‌ల వైఫల్యానికి ఏజెన్సీలే కారణమని, మరమ్మతుల ఖర్చును మొత్తం అవే భరించాలని కాంగ్రెస్ సర్కార్ డిమాండ్ చేస్తున్నది. బరాజ్‌ల వైఫల్యంపై విచారణకు సర్కార్ నియమించిన జస్టిస్ ఘోష్ కమిషన్, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్, కేంద్రం ఏర్పాటు చేసిన ఎన్‌డీఎస్‌ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ) నిపుణుల బృందం నివేదికలు మాత్రం ఎలాంటి స్పష్టమైన కారణాలు వెల్లడించలేదు. అసంబద్ధమైన నివేదికలు అందజేశాయి. బరాజ్‌ల వైఫల్యానికి తమ బాధ్యతే లేదంటూ ఏజెన్సీలు తేల్చిచెప్తున్నాయి. పునరుద్ధరణ ఖర్చును అదనంగా చెల్లించాల్సిందేనని, అందుకు మరోసారి మిగతా 2లో..



# తాటికల్లు విద్యార్థికి రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంకు

**నల్లగొండ బ్యూరో, (వార్తా వేదిక సూర్య)-ఏప్రిల్ 12:** ఇంటర్ ఫలితాల్లో నకిరేకల్ మండలం తాటికల్ గ్రామానికి చెందిన సిరికొండ రవీందర్, సిరికొండ భగత్ ఉత్తమ ప్రదర్శన కనబరిచాడు. మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో మొత్తం 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంక్ లో నిలిచాడు. సామాన్య, మధ్యతరగతి కుటుంబానికి చెందిన భగత్ lkg నుంచి పదవ తరగతి వరకు నల్లగొండలోని ఎస్ పీఆర్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించాడు. ఇంటర్మీడియట్ హైదరాబాదులోని రావిర్యాల నారాయణ జూనియర్ కళాశాలలో చదువుతున్నాడు. ఈ సందర్భంగా భగత్ మాట్లాడుతూ.. ఐఐటీ తన లక్ష్యమన్నారు. భగత్ రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించడంతో కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# వ్యక్తిగత సమస్యలతో పెట్టే పార్టీలు సక్సెస్ కావు



- కవిత పార్టీ పెట్టాలనుకోవడం ఆమె వ్యక్తిగతం..
- జైలుకు వెళ్తే సీఎం అవుతామనుకోవడం భ్రమ..
- పార్టీ పేరును బీఆర్ఎస్‌గా మార్చి నష్టపోయాం
- మళ్లీ టీఆర్ఎస్‌గా మార్చే అంశాన్ని పరిశీలిస్తాం..
- ఎన్టీఆర్, వైఎస్సార్, చంద్రబాబు, కేసీఆర్ గొప్ప సీఎంలు
- గతంలో తప్పులు చేశాం.. సరిదిద్దుకుంటాం..
- కార్యకర్తలే కేంద్రంగా రాజకీయాలు చేస్తాం
- 2027లో పాదయాత్ర చేపడతా..
- మీడియాతో చిట్‌చాట్‌లో కేటీఆర్ వ్యాఖ్యలు

మంచిర్యాల, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 12:

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, తన సోదరి కవిత కొత్త పార్టీ పెట్టే అంశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తొలిసారి స్పందించారు. రాజకీయ పార్టీని ఎవరైనా పెట్టవచ్చునని, అయితే పదవుల కోసం, వ్యక్తిగత సమస్యలతో పెట్టే పార్టీలు సక్సెస్ కావన్నారు. పిల్లలు తండ్రిని సంతోషపెట్టకపోయినా ఫర్వాలేదు గానీ.. ఏడిపించవద్దని వ్యాఖ్యానించారు. ఆదివారం మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి హాజరైన కేటీఆర్.. మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ఈ సందర్భంగా కవిత కొత్త పార్టీ పెడుతున్న అంశంపై స్పందిస్తూ.. అది ఆమె వ్యక్తిగతమన్నారు. ''ప్రజాస్వామ్యంలో ఎన్ని పార్టీలైనా రావచ్చు. కానీ, ప్రజలు ఓట్లు వేయాలి కదా! వ్యక్తిగత బాధలు చూపిస్తే ప్రజలు నమ్మరు కదా! ఒకరిద్దరు వ్యక్తులు జైలుకు వెళ్లొచ్చి ముఖ్యమంత్రులు అయినంత మాత్రాన.. మళ్లీ అలా జరుగుతుందని అనుకోవడం పొరపాటు. జైలుకెళ్తే సీఎం అవుతారనుకోవడం భ్రమ'' అని కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రులుగా ఎన్టీఆర్, వైఎస్సార్, చంద్రబాబు, కేసీఆర్ రాష్ట్రాన్ని చరిత్రలో నిలిచిపోయేలా పాలించారని, వారి స్ఫూర్తితో తాము ముందుకెళతామని చెప్పారు. టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్‌గా మార్చిన తర్వాత పార్టీ రాజకీయంగా నష్టపోయిందన్నారు. బీఆర్ఎస్ పేరును తిరిగి టీఆర్ఎస్‌గా మార్చాలంటూ ప్రజల నుంచి డిమాండ్లు వస్తున్నాయని, ఈ విషయాన్ని కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. దీనిపై తుది నిర్ణయం కేసీఆర్‌దేనన్నారు. అయితే టీఆర్ఎస్ అనే పేరు ప్రస్తుతం ఖాళీగా ఉందని, ఎవరైనా దానిని పెట్టుకోవచ్చని కవిత ఇటీవల వ్యాఖ్యానించిన నేపథ్యంలో కేటీఆర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. కాగా, తమ కుటుంబంలో ఎలాంటి పదవుల గొడవలు లేవని కేటీఆర్ అన్నారు. గతంలో తాము చిన్న చిన్న తప్పులు చేశామని, ఆ లోపాలను సరిదిద్దుకుంటామని చెప్పారు. టీడీపీలో నాయకులు నేరుగా కార్యకర్తలతో మమేకమవుతారని, బీఆర్ఎస్‌లో అది లోపించడం వల్లే ఓడిపోయామని తెలిపారు. గతంలో ఎమ్మెల్యే కేంద్రంగా రాజకీయాలు చేశామని, ఇకపై కార్యకర్తలను కేంద్రంగా చేసుకుని రాజకీయాలు చేస్తామని ప్రకటించారు. జర్నలిస్టుల సమస్యలపై స్పందిస్తూ.. వారికి తాము కూడా పూర్తిగా న్యాయం చేయలేకపోయి ఉండవచ్చునని, అన్నీ చేశామని కూడా తాము చెప్పడం లేదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ మేనిఫెస్టోలో పెట్టడం ద్వారా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యలపై తాను 2027లో పాదయాత్ర చేపడతానని కేటీఆర్ ప్రకటించారు. పదేళ్ల కాలంలో పార్టీకి, ప్రజలకు మధ్య దూరం పెరిగిందని, దానిని తగ్గించేందుకు అన్నివిధాలా ప్రయత్నిస్తామని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన కొన్ని లోపాలను కేసీఆర్ బహిరంగంగానే అంగీకరించారని గుర్తు చేశారు. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి నాయకత్వాన్ని సమన్వయం చేసుకోవడంలో తాము విఫలమయ్యామన్నారు. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల నుంచి లక్షలాది మంది కార్మికులు గల్ఫ్ దేశాల్లో ఉన్నప్పటికీ, వారి ప్రయోజనాల కోసం సరైన 'గల్ఫ్ పాలసీ'ని తీసుకురాలేకపోయామని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా కొన్ని రంగాలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడంతో ఇలాంటి లోపాలు తలెత్తాయన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో దోచుకో.. దాచుకో పథకం మాత్రమే నడుస్తోందని కేటీఆర్ అన్నారు. అందుకే ముఖ్యమంత్రితో సహా మంత్రులు, ఎమ్మెల్యేలు ఎక్కడికక్కడే దోచుకుంటున్నారని ఆరోపించారు. ఆదివారం మంచిర్యాలలో బీఆర్ఎస్ జిల్లా కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. సింగరేణిలో ముఖ్యమంత్రి బావమరిది సృజన్‌రెడ్డి కనుసన్నల్లో కాంట్రాక్టులు ఇస్తున్నారని ఆరోపించారు. టెండర్లలో సైట్ విజిట్ సర్టిఫికెట్‌ను అడ్డం పెట్టుకొని సృజన్‌రెడ్డి రూ.వేల కోట్లు సంపాదిస్తున్నారని ధ్వజమెత్తారు. తాము ఇచ్చిన 16వేల వారసత్వ ఉద్యోగాలపై కాంగ్రెస్ ఏసీబీ విచారణ జరుపుతామంటోందని, ముందుగా సీఎం బావమరిది మీద ఎంక్వైరీలు వేయాలని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్ వల్ల రాష్ట్రంలో అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలు పెరుగుతాయని, దీంతో బీఆర్ఎస్‌కు భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు వస్తాయని కేటీఆర్ మీడియాతో చిట్‌చాట్‌లో అన్నారు. ప్రస్తుతం ఉన్న నిష్పత్తి ప్రకారం డీలిమిటేషన్ చేపడితే ఎవరికీ అభ్యంతరాలు ఉండవన్నారు. పార్లమెంటులో ప్రస్తుతం ఎంపీ స్థానాల్లో దక్షిణాది రాష్ట్రాలకు 24 శాతం వాటా ఉందని, ఇకపైనా ఈ శాతం తగ్గకుండా డీలిమిటేషన్ చేపట్టాలన్నారు. రాబోయే ఎన్నికల్లో తాము ఎవరితోనూ పొత్తు పెట్టుకోబోమని తెలిపారు. ఎట్టిపరిస్థితుల్లోనూ బీజేపీతో కలిసి పోటీ చేయబోమని, బీఆర్ఎస్ ఒంటరిగానే బరిలోకి దిగుతుందని స్పష్టం చేశారు. పొత్తులు తమకు కలిసిరావన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ఎమ్మెల్యే అభ్యర్థులను మార్చగలిగితే తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశాలున్నాయని పేర్కొన్నారు.

# కలిసి రండి



(మొదటి పేజీ తరువాయి)

చరిత్రాత్మక ప్రయత్నంలో భాగమైనందుకు ఎల్లప్పుడూ గర్వపడతారని, ఈ అవకాశాన్ని జారిపోనివ్వకూడదని ప్రధాని సూచించారు.

## ఇన్నాళ్లూ నిద్ర పోయారా?: ఖర్గే

మహిళా రిజర్వేషన్ల అమలుపై ఏప్రిల్ 16 నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నట్లు ప్రధాని మోదీ ప్రకటించడంపై కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ''2023లోనే మహిళా కోటా చట్టం చేసినా 30 నెలల పాటు నిద్రపోయి, ఇప్పుడు ఎన్నికల వేళ రాజకీయ లబ్ధి కోసం హడావుడి చేస్తున్నారా?'' అంటూ మోదీకి రాసిన లేఖలో సూటిగా ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ల చట్టసవరణతో ముడిపడి ఉన్న డీలిమిటేషన్ అంశంపై చర్చించడానికి.. ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసే ఏప్రిల్ 29 తర్వాత ఎప్పుడైనా అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. మహిళా రిజర్వేషన్ల తక్షణ అమలు పై అందరిలోనూ ఏకాభిప్రాయం ఉందని ప్రధాని తన లేఖలో పేర్కొనడాన్ని ఖర్గే తప్పుబట్టారు. 2023 సెప్టెంబరులో బిల్లు పాసైనప్పుడే.. వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ తరపున తాను డిమాండ్ చేశానని, అప్పుడు పట్టించుకోకుండా ఇప్పుడు విపక్షాల్ని సంప్రదించకుండానే ఈ ప్రత్యేక సమావేశాలకు పిలిచారని విమర్శించారు. నియోజకవర్గాల పునర్విభజనపై వివరాలు వెల్లడించకుండానే కేంద్రం తమ సహకారాన్ని కోరుతోందని, పునర్విభజన వివరాలు, ఇతర అంశాలపై స్పష్టత లేకుండా ఈ చట్టంపై పార్లమెంటు సమావేశాలలో అర్థవంతమైన చర్చ అసాధ్యమని ఖర్గే తేల్చిచెప్పారు. రాజకీయ పక్షాలతో సంప్రదింపులు జరిపామని ప్రధాని మోదీ చెప్పడం అసత్యమని విమర్శించారు. కేవలం రాజకీయ మైలేజీ కోసమే మోదీ సర్కారు తొందరపడుతోందని ఆయన ఆరోపించారు. కాగా, మోదీ ప్రభుత్వం జనాభా లెక్కల సేకరణను అటకెక్కించాలని చూస్తోందని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఆరోపించారు. దేశాన్ని తప్పుదోవ పట్టించే ఎజెండాతో మహిళా రిజర్వేషన్ బిల్లును సవరించాలని ప్రధాని మోదీ భావిస్తున్నారని, ఇది భారీ వంచనేనని ఆదివారం 'ఎక్స్'లో ఆయన ధ్వజమెత్తారు.

# అగ్రిమెంట్ చేసుకోవాల్సిందే..



(మొదటి పేజీ తరువాయి)

ఒప్పందాలు చేసుకోవాలని పట్టుబడుతూ వస్తున్నాయి. దీంతో నిర్మాణ ఏజెన్సీలతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సచివాలయంలో తాజాగా భేటీ అయ్యారు. నీటిపారుదల శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీధర్, ప్రభుత్వ సలహాదారు ఆదిత్యానాథ్‌దాస్, ఈఎన్సీలు, సీఈలతో కలిసి ఏజెన్సీల ప్రతినిధులతో ఆయా అంశాలపై చర్చించారు. బరాజ్‌ల పునరుద్ధరణ పనుల పురోగతి అంశాలను సమీక్షించా రు. ఒప్పంద అం శాలపై నిర్ణయాలు తీసుకొన్నట్టు ఇరిగేషన్ వర్గాలు వెల్లడించాయి.

## పనుల కోసం ప్రత్యేక స్టీరింగ్ కమిటీ

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల పునరుద్ధరణ పనులు వేగవంత చేయాలని అధికారులు, ఏజెన్సీ సంస్థలను రాష్ట్ర సాగునీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. పనుల వేగవంతానికి నీటిపారుదల రంగ నిపుణులు కర్నల్ పరీక్షిత్ మెహ్రా కన్వీనర్‌గా ఉన్నతస్థాయి స్టీరింగ్ కమిటీని తక్షణమే ఏర్పాటు చేయాలని సూచించారు. వారానికి రెండుసార్లు సమావేశమై ఎప్పటికప్పుడు పనుల పురోగతిని సమీక్షించాలని, అందుకోసం ప్రత్యేక అధికారిని నియమించాలని దిశానిర్దేశం చేశారు. నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, ఏజెన్సీలతో భేటీలో బరాజ్‌ల పునరుద్ధరణ పనుల పురోగతి అంశాలను సమీక్షించారు. నిర్దేశిత గడువులోనే అన్నారం, సుందిళ్ల పనులు పూర్తవుతాయని, అదే సమయంలో మేడిగడ్డలో కొంత భాగాన్ని పూర్తి చేయగలమనే ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. పుణెలోని కేంద్ర జల, విద్యుత్తు పరిశోధనా సంస్థ (సీడబ్ల్యూపీఆర్ఎస్) 45 రోజుల్లోగా సాంకేతిక పరీక్షలు నిర్వహించి నివేదికలను సమర్పిస్తుందని, అందుకు అనుగుణంగా ఏజెన్సీలు తమ శిబిరాలు, భోజన సదుపాయాలు, లాజిస్టిక్స్‌ను పునరుద్ధరించాలని, ఇంజినీర్లు, టెక్నీషియన్లు, రిగ్ ఆపరేటర్లకు వసతి, ఆహార సమస్యలు రాకుండా చూడాలని సూచించారు. ఇసుక తొలగింపు, జీపీఆర్ (భూభౌతిక) పరీక్షలు, సైట్ సిద్ధం పనులన్నీ ఏజెన్సీల పూర్తి సహకారంతో నిర్వహించాలని ఆదేశించారు.




# 75.34శాతం ఉత్తీర్ణత

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 12:



ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఈ సంవత్సరం 70 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ద్వితీయ సంవత్సరంలో 75.34 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, ప్రథమ సంవత్సరం విద్యార్థుల్లో 66.20 శాతం ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరంలో గత మూడేళ్లలో ఇదే అత్యధిక శాతం ఉత్తీర్ణత కావటం గమనార్హం. ప్రథమ సంవత్సరం పరీక్షలకు మొత్తం 4,89,123 మంది హాజరు కాగా, 3,23,806 మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 4,53,932 మంది హాజరుకాగా, 3,41,984 మంది పాసయ్యారు. ఈ ఏడాది ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు నిర్వహించిన ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలను ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన ఆదివారం ఇంటర్ బోర్డు కార్యాలయంలో విడుదలచేశారు. ఈసారి ఇంటర్ ఫలితాల్లో బాలుర ఉత్తీర్ణత శాతం తగ్గగా, బాలికలు అత్యధికంగా పాసయ్యారు. మొత్తం 33 జిల్లాలోనూ ఇదే పరిస్థితి ఉంది. ఎంపీసీ గ్రూపులో ప్రథమ సంవత్సరంలో 74.74 శాతం, ద్వితీయ సంవత్సరంలో 80.67 శాతం మంది ఉత్తీర్ణులు అయ్యారు. బైపీసీలో ప్రథమ సంవత్సరంలో 70.11 శాతం, ద్వితీయ సంవత్సరంలో 75.99 శాతం ఉత్తీర్ణత నమోదైంది. సీఈసీలో ఫస్టియర్‌లో 41.76 శాతం, సెకండియర్‌లో 49.43 శాతం ఉత్తీర్ణులయ్యారు.

## మే-13 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్ష తేదీలను ఇంటర్ బోర్డు ఆదివారం ప్రకటించింది. మే-13 నుంచి ఈ పరీక్షలు ప్రారంభమై అదే నెల 21న ముగియనున్నాయి. ప్రథమ సంవత్సరం పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, ద్వితీయ సంవత్సరం మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5-30 వరకు ఉంటాయి. ప్రాక్టికల్ పరీక్షలు మే 22 నుంచి 25 వరకు రోజుకు రెండు పూటలు ఉంటాయి. ఈ పరీక్షల కోసం ఫీజును ఈ నెల 13 నుంచి 20 వరకు సంబంధిత కాలేజీల్లో మాత్రమే చెల్లించాలని, ఆన్‌లైన్లో స్వీకరించబోమని ఇంటర్ బోర్డు అధికారులు తెలిపారు.

## నేటి నుంచి రీకౌంటింగ్, రీవెరిఫికేషన్..

పరీక్ష పేపర్లలో మార్కుల రీకౌంటింగ్‌తోపాటు సమాధాన పత్రం స్కాన్ కాపీ, రీ వెరిఫికేషన్ కోసం విద్యార్థులు సోమవారం నుంచి దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ నెల 13 నుంచి 20 వరకు ఆన్‌లైన్లో దరకాస్తు చేసుకోవాలి. రీకౌంటింగ్ కోసం ప్రతి సబ్జెక్టుకు రూ.100 చొప్పున, రీవెరిఫికేషన్, స్కాన్డ్ కాపీల కోసం ప్రతి సబ్జెక్టుకు రూ.800 చొప్పున చెల్లించాలి.

# శాంతి చర్చలు విఫలం

(మొదటి పేజీ తరువాయి)

స్పీకర్ మహమ్మద్ బకర్ ఘాలిబఫ్, విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ఉన్నారు.

## యుద్ధంలో సాధించలేనివి..

ఇరాన్ అణు కార్యక్రమం, హొర్ముజ్ జలసంధి నియంత్రణ, స్తంభింపజేసిన ఇరాన్ ఆస్తులను విడుదల చేయడం వంటి అంశాల పై ఏకాభిప్రాయం కుదరకపోవడంతోనే చర్చలు విఫలమయ్యాయని ఇరాన్ మీడియా తెలిపింది. చర్చల సందర్భంగా తమ ప్రతినిధి బృందం సానుకూల ప్రతిపాదనలు అందించిందని, అయితే అమెరి కా తమ నమ్మకాన్ని పొందలేకపోయిందని ఘాలిబఫ్ తెలిపారు. 'మా ప్రజల హక్కుల సాధనకు సైనిక పోరాటంతోపాటు దౌత్యం కూడా ఓ మార్గమని భావిస్తున్నాం. అయితే 40 రోజుల యుద్ధంలో సాధించిన విజయాలను సుస్థిరం చేసుకునే ప్రయత్నాలను విరమించుకోం' అని ఆయన స్పష్టంచేశారు. అమెరికా అర్థం లేని డిమాండ్లే ఒప్పందం కుదరకపోవడానికి కారణమని ఇరాన్ పాక్షిక ప్రభుత్వ మీడియా సంస్థ తాస్నిమ్ ఆరోపించింది. యుద్ధం ద్వారా సాధించలేకపోయినవి అమెరికా చర్చల్లో ప్రతిపాదించిందని స్థానిక మీడియా పేర్కొ న్నది. హొర్ముజ్ జలసంధి, అణు శక్తికి సంబంధించి అమెరికా సా ధ్యం కాని ప్రతిపాదలు చేసిందని, ఇరాన్ వాటిని తిరస్కరించినట్టు వెల్లడించింది.

# ఇక హర్మ్యూజ్‌ను దిగ్బంధిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

నాగరికతను అంతం చేస్తానని తాను హెచ్చరించడంతోనే ఇరాన్ చర్చల కోసం దిగివచ్చిందని చెప్పారు. ఇప్పుడు చర్చల నుంచి వెళ్లిపోయినా.. తిరిగి వస్తుందని, అమెరికా డిమాండ్లకు అంగీకరి స్తుందని భావిస్తున్నట్టు తెలిపారు.

## బెదిరింపులకు అమెరికా లొంగదు..

హొర్ముజ్ జలసంధిని దిగ్బంధించే ప్రక్రియను తమ నౌకాదళం వెంటనే ప్రారంభిస్తుందని ట్రంప్ ప్రకటించారు. జలసంధిలో రాకపో కలకు తామే అనుమతి ఇచ్చే స్థితికి చేరుకుంటామన్నారు. జలసం ధిలో సీమైన్స్ ఉన్నాయని భయపెట్టి టోల్ ఫీజులు వసూలు చేసేం దుకు ఇరాన్ ప్రయత్నిస్తోందని, ఇది ప్రపంచ స్థాయి దోపిడీ అని వ్యాఖ్యానించారు. ప్రపంచ నేతలు, ముఖ్యంగా అమెరికా ఇలాంటి బెదిరింపులకు లొంగబోదని స్పష్టం చేశారు. అక్రమ దోపిడీ ద్వారా ఇరాన్ లాభపడేందుకు తాము అనుమతించబోమన్నారు. త్వరలోనే జలసంధి దిగ్బంధం మొదలవుతుందని, యూకే సహా మరికొన్ని దేశాలు కూడా ఇందులో భాగమవుతాయని తెలిపారు. అయితే అన్ని నౌకలు స్వేచ్ఛగా జలసంధిని దాటాలని, లేకపోతే ఒక్కటి కూడా వెళ్లకూడదని పేర్కొన్నారు. వెనెజువెలా చమురును అమ్ముకోకుండా నియంత్రించిన తరహాలో, మరింత భారీ స్థాయిలో ఇది జరుగుతుందని చెప్పారు. ఇరాన్‌కు టోల్ ఫీజు కట్టిన ప్రతి నౌకను ఆపి, తనిఖీ చేయాలని తమ నౌకా దళాన్ని ఆదేశించానని ట్రంప్ చెప్పారు. అక్రమ టోల్ చార్జీలు చెల్లించిన ఏ నౌక అయినా కూడా అంతర్జాతీయ జలాల్లో సురక్షిత ప్రయాణం చేయలేదని హెచ్చరించారు.

## సీమైన్స్‌ను తొలగిస్తాం..

జలసంధిలో ఇరాన్ పెట్టిన సీమైన్స్‌ను తొలగించే ప్రక్రియను వెంటనే ప్రారంభిస్తామని ట్రంప్ తెలిపారు. ఈ క్రమంలో అమెరికా నౌకలపైగానీ, శాంతియుత వాణిజ్య నౌకలపైగానీ ఇరాన్ కాల్పులు జరిపితే పేల్చివేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే తీవ్రంగా దెబ్బ తిన్న ఇరాన్‌కు ఈ పరిస్థితిని ఎలా ముగించాలో బాగా తెలుసని వ్యాఖ్యానించారు. ఇరాన్ నేవీ, ఎయిర్‌ఫోర్స్, రక్షణ వ్యవస్థలు పూర్తిగా నాశనం అయ్యాయని, ఖమేనీ సహా చాలా మంది నేతలు మృతి చెందారని.. ఇదంతా వారి అణు కార్యక్రమంపై మొండిపట్టుతోనే జరిగిందని పేర్కొన్నారు. ఇరాన్‌కు కావాల్సింది డబ్బు, అణ్వస్త్రాలు మాత్రమేనని వ్యాఖ్యానించారు. దాడి కోసం తాము పూర్తి సన్నద్ధతతో ఉన్నామని.. సరైన సమయంలో మా సైన్యం ఇరాన్‌లో మిగిలిన కాస్త పనిని కూడా పూర్తి చేస్తుందని పేర్కొన్నారు. తాము కావాలనుకుంటే ఒక్క రోజులో ఇంధన వనరులు, విద్యుత్ ప్లాంట్లు సహా ఇరాన్‌ను సర్వనాశనం చేయగలమన్నారు. ఇరాన్‌కు చైనా మిలిటరీ సాయం అందజేస్తోందని వార్తలు వస్తున్నాయని.. అదే నిజమైతే చైనాపై 50శాతం అదనపు సుంకాలు విధిస్తామని ట్రంప్ ప్రకటించారు.

## భారత్‌తో యుద్ధం ఆపానని..!

ఇస్లామాబాద్‌లో పాక్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్, ప్రధాని షెహబాజ్‌ల నేతృత్వంలో ఇరాన్‌తో జరిగిన చర్చల సారాంశాన్ని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, జేరేడ్ కుష్నర్ తనకు వివరించారని ట్రంప్ తెలిపారు. ఆసిమ్ మునీర్, షెహబాజ్ అసాధారణ వ్యక్తులని ప్రశంసించారు. భారత్‌తో ఘోర యుద్ధాన్ని నివారించి మూడు కోట్ల నుంచి 5 కోట్ల మంది ప్రాణాలను కాపాడానని వారు తరచూ తనకు ధన్యవాదాలు చెబుతుంటారని పేర్కొన్నారు. అలాంటి మానవతా దృక్పథం చూపానని వినడం తనకు సంతోషం కలిగిస్తుందన్నారు

# నేటితో ముగియనున్న డ్రగ్స్ కేసు నిందితుల కస్టడీ

శంషాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 12:

మొయినాబాద్ ఫామ్‌హౌస్ కేసులో నిందితులైన మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, రితేశ్‌రెడ్డి కస్టడీ గడువు సోమవారం ముగియనుంది. దీంతో వారిని పోలీసులు సోమవారం మరోసారి కోర్టులో హాజరుపరచనున్నారు. నిందితులను ఇప్పటికే నాలుగు సార్లు కస్టడీలోకి తీసుకున్న సిట్ అధికారులు పలు కీలక విషయాలను రాబట్టినట్లు తెలుస్తోంది. మరో ఐదురోజుల కస్టడీ కోరుతూ పిటిషన్ దాఖలు చేయనున్నట్లు వారు చెప్పారు. మరోవైపు రోహిత్‌రెడ్డి బెయిల్ కోసం సోమవారం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తామని ఆయన తరఫు న్యాయవాదులు తెలిపారు. నిందితులకు హైకోర్టు బెయిల్ మంజూరు చేస్తుందా? లేదా మరోసారి కస్టడీకి తరలిస్తుందా అనేది సోమవారం తేలనుంది..

# వ్యక్తి ప్రాణం నిలిపిన.. కలెక్టర్ ఔదార్యం

వడ దెబ్బకు బైక్ పైనుంచి పడి.. గాయపడిన వ్యక్తి

పార్వతీపురం/సీతానగరం/బెలగాం, ఏప్రిల్ 12:

విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం కృష్ణాపురానికి చెందిన శ్రీనివాసరావు ఆదివారం మధ్యాహ్నం ద్విచక్ర వాహనంపై సీతానగరం నుంచి స్వగ్రామానికి బయల్దేరాడు. ఎండ తీవ్రతకు అతడు చినభోగిల వద్ద బైక్ పైనుంచి పడి, గాయపడ్డాడు. అటుగా వెళ్తున్న పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి అతడిని చూసి వాహనాన్ని ఆపారు. శ్రీనివాసరావును తన వాహనంలో ఎక్కించుకుని సీతానగరం ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం పార్వతీపురం జిల్లా కేంద్రాసుపత్రికి తరలించారు. డాక్టర్లు శ్రీనివాసరావుకు వైద్య సేవలు అందించి ప్రాణాపాయం నుంచి గట్టెక్కించారు.



## తూర్పునూరి నేహ శ్రీ ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయి ర్యాంకు

చౌటుప్పల్ ఏప్రిల్ 12 వార్తావేదిక సూర్య.

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ లింగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన తోర్పునూరి నేహ శ్రీ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించి సత్తా చాటింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ప్రభుత్వ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల కళాశాలలో చదివిన నేహ శ్రీ 470 మార్కులకు గాను 466 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించింది. నిరుపేద కుటుంబానికి చెందిన నేహశ్రీ పాఠశాల విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివింది. రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన నేహశ్రీని పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు

: దబ్బటి శేఖర్

చౌటుప్పల్ ఏప్రిల్ 12 వార్త వేదిక సూర్య



సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ పత్రిక ప్రకటన లో తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో యాదాద్రి భువనగిరి విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణత సాధించిన వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ ఈ పరీక్ష ఫలితాల్లో ఫెయిల్ అయిన వారు మానసికంగా కుంగిపోయి అనారోగ్య పాలు కాకుండా మళ్లీ సప్లమెంటరీ పరీక్షలు ఉంటాయి కావున ఆ పరీక్షల్లో బాగా చదివి ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యార్థులకు పత్రిక ప్రకటనలో తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన సర్పంచ్ శిగ నరేష్ గౌడ్

యాదాద్రి భువనగిరి ఏప్రిల్ 11 వార్తావేదిక సూర్య.





యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం ముగ్ధంపల్లి గ్రామంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సూచన మేరకు మట్ట సంధ్యా వెంకటేశం ఇందిరమ్మ ఇల్లును మరియు మట్ట శారద గారి ఇందిరమ్మ ఇండ్లను గ్రామ సర్పంచ్ శిగ నరేష్ గౌడ్ ఆదివారం ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించి నూతనంగా గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు సర్పంచ్ శిగ నరేష్ గౌడ్ నూతన వస్త్రాలను సర్పంచ్ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణం చేయించడంతో ఎంతోమంది నిరుపేదలు సొంతింటి కలను నెరవేర్చుకొని ఎంతో ఆనందోత్సవాల మధ్య పేద ప్రజలు ఉన్నారని రానున్న రోజుల్లో రెండవ విడుతలో నిజమైన అర్హత కలిగిన ప్రతి పేదవాడికి ఖాళీ స్థలం ఉన్నవాడికి ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణం చేపిస్తామని అన్నారు మరియు ఖాళీ స్థలం లేని వారికి కూడా ఖాళీ స్థలంతో పాటు ఇండ్లను నిర్మాణం చేసే కార్యక్రమం కూడా ప్రభుత్వం గౌరవ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆలోచన చేస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శెట్టి సోని మల్లేష్ వెంకటేశం గోపి శేఖర్ రెడ్డి ప్రసన్న శంకర్ బాలకృష్ణ రాధిక సురేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

- మనువాద సిద్ధాంతాన్ని ఎదుర్కొందాం
- సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి




యాదాద్రి భువనగిరి ఏప్రిల్ 11 వార్తావేదిక సూర్య.

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్చి దాని స్థానంలో మనువాద రాజ్యాంగాన్ని తీసుకొచ్చే ప్రయత్నాన్ని అడ్డుకుందామని సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన "భారత రాజ్యాంగం పరిరక్షణ – సవాళ్ళు" పై సెమినార్ లో ముఖ్య అతిథిగా చంద్రారెడ్డి పాల్గొని మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక విధులు, ఆదేశిక సూత్రాలను తుంగలో తొక్కి, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ నియంతృత్వ పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పెద్దలు రాజ్యాంగంలో ఉన్న లౌకిక, సోషలిస్ట్, సామ్యవాద పదాలు ఉచ్చరించేందుకు జంకుతున్నారని అన్నారు. రాజ్యాంగం అందించిన ఫలాలను అట్టడుగు ప్రజలకు అందకుండా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడం వల్ల రిజర్వేషన్లు కనుమరుగు చేస్తున్నారని అన్నారు. విద్యా, వైద్యం నుండి పేదలను దూరం నెట్టేస్తున్నారని తెలిపారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు భిన్నంగా మనువాద సిద్ధాంతాన్ని అమలు చేసేందుకు అన్ని ప్రభుత్వ విభాగాలలో ఆర్ఎస్ఎస్ వ్యక్తులతో నియామకాలు చేపడుతున్నదని అన్నారు. దేశాన్ని పురోగమనం వైపు కాకుండా తిరోగమనం వైపు తీసుకెళుతుందని అన్నారు.

స్వాతంత్ర్యానికి పూర్వం నుండే సాధించుకున్న కార్మిక చట్టాలను సైతం రద్దుచేసి బాగా డబ్బున్న కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా లేబర్ కోడ్స్ తెచ్చిందని అన్నారు. ఈ లేబర్ కోడ్స్ యూనియన్లు పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు, రాయబారాలు, సంప్రదింపులు లేకుండా చేసి కార్మికులను బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తుందన్నారు. పని గంటలు పెంచడంతోపాటు కనీస వేతనాలపై జవాబుదారితనం లేకుండా వదిలేసే పరిస్థితులు రానున్నాయని మొత్తంగా కార్మికులను శ్రమదోపిడి చేసి బానిసలుగా మార్చేందుకు కుట్రలు చేస్తుందని అన్నారు. పౌర సంబంధమైన క్రిమినల్ చట్టాలను రద్దుచేసి కొత్త చట్టాలను తీసుకొచ్చి పాలకవర్గాలకు, డబ్బున్న వారికి ఉపయోగపడే విధంగా ప్రజలకు వ్యతిరేకమైనవిగా తీసుకొచ్చిందన్నారు. వ్యవసాయ రంగంలో రైతులను తమ భూముల నుండి తామంతట తామే వెళ్లిపోయేందుకు వ్యవసాయ చట్టాలను తెచ్చిందని అన్నారు. అదేవిధంగా గ్రామీణ పేదలకు ఉపాధి హామీ పనులు భవిష్యత్తులో లేకుండా చేయడం కోసం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో విబి జి రామ్ జి స్కీమును తెచ్చిందని అన్నారు. మహనీయుల ఆశయ సాధన కోసం పార్టీలకు అతీతంగా పోరాడుదాం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, పట్టణ కన్వీనర్ గంధముల మాతయ్య, నాయకులు ఊదరి రామచందర్, ఆడెపు వెంకటేష్ ఇటికల బిక్షపతి బాల నరసింహ సల్ల రాజయ్య బట్టు కొండయ్య రాజలింగం వరమ్మ శాంతమ్మ సత్యమ్మ సుజాత సునీత కుమారి తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించిన సర్పంచ్ శిగ నరేష్ గౌడ్

యాదాద్రి భువనగిరి ఏప్రిల్ 11 వార్తావేదిక సూర్య.

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం ముగ్ధంపల్లి గ్రామంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం ఎస్సీ కాలనీ మెయిన్ రోడ్డు నుండి పోచమ్మ గుడి వరకు గ్రామ సర్పంచ్ శిగ నరేష్ గౌడ్ సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ శిగ నరేష్ గౌడ్ మాట్లాడుతూ గౌరవ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హెచ్ఎండి నిధుల మంజూరు చేయడంతో గ్రామంలో సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు అంచలవారిగా ఒక్కొక్కటి చేసుకోవడం జరుగుతుంది, గ్రామంలో మట్టి రోడ్డు కనిపించకుండా మరియు ఓపెన్ మురికి కాలువలు కనిపించకుండా ప్రతి వీధిలో సిసి రోడ్లు నిర్మాణం తో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడతామని గ్రామ అభివృద్ధి కొరకు పార్టీలకు కులాలకు మతాలకు అతీతంగా అందరం కలిసికట్టుగా ఒకరికి ఒకరం సహకరించుకొని గ్రామ అభివృద్ధిని పరుచుకోవాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారం తో గ్రామానికి మరిన్ని నిధులు తీసుకొచ్చి మోడల్ గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయడం కొరకు అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శెట్టి సోనీ మల్లేష్ ఎంజాల



వెంకటేష్ మట్ట గోపి శేఖర్ రెడ్డి ప్రసన్న గోరుగంటి శంకర్ బాలకృష్ణ పాదం రాధిక సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దటూరు కుర్రాడి భక్తికి అయోధ్య ఫిదా



: తన చేతులతో గీసిన రామయ్య చిత్రపటాన్ని స్వామికి సమర్పించిన కార్తికేయ

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 12 ( వార్త వేదిక సూర్య ) :

భక్తికి సరిహద్దులు లేవని, సంకల్పం ఉంటే ఎంతటి దూరమైనా భగవంతుడిని చేరుకోవచ్చని కడప జిల్లా ప్రొద్దటూరుకు చెందిన కార్తికేయ చాటిచెప్పాడు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తున్న కార్తికేయ, తనలోని కళా నైపుణ్యాన్ని భక్తితో జోడించి అయోధ్య రామయ్యపై ఉన్న మక్కువను చాటుకున్నాడు. భవానీ మాత భక్తుడైన కార్తికేయకు సోషల్ మీడియాలో వచ్చే అయోధ్య మందిర వీడియోల ద్వారా అయోధ్యనాథుని వైభవం గురించి తెలిసింది. ఆన్‌లైన్‌లో స్వామివారి దివ్య మంగళ స్వరూపాన్ని చూసిన ఆయనకు గొప్ప స్ఫూర్తి కలిగింది. ఆ స్ఫూర్తితో ఒక కాగితంపై అయోధ్య రామయ్య చిత్రాన్ని ఎంతో అందంగా, కళ్లకు కట్టినట్లుగా చిత్రించాడు. తొలిసారిగా అయోధ్యను సందర్శించిన కార్తికేయ, ఆదివారం తన మొదటి దర్శనంలోనే తాను గీసిన చిత్రపటాన్ని స్వామివారికి భక్తితో సమర్పించాడు. ఒక ప్రైవేట్ ఉద్యోగంలో బిజీగా ఉంటూనే, సమయాన్ని వెచ్చించి స్వామివారి రూపాన్ని అద్భుతంగా చిత్రించడం పట్ల తోటి భక్తులు మరియు ఆలయ వర్గాలు అభినందనలు తెలియజేశాయి. స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని పలువురు ఆకాంక్షించారు.

# శివరాంపల్లిలో అగ్నిప్రళయం: 'డైమండ్ ఫ్లవర్' గోదాం భస్మం

ఎగిసిపడిన కెమికల్ మంటలు.. భయాందోళనలో స్థానికులు

కోట్లలో ఆస్తి నష్టం.. నిలిపివేసిన విద్యుత్ సరఫరా

రంగంలోకి అగ్నిమాపక, హైడ్రా బృందాలు



మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 12 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ సర్కిల్ శివరాంపల్లి పరిధిలో ఆదివారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. స్థానిక 'డైమండ్ ఫ్లవర్ డెకరేషన్' గోదాంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి పరిసర ప్రాంతాలను ఉక్కిరిబిక్కిరి చేశాయి. ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కానప్పటికీ, సుమారు కోట్ల రూపాయల విలువైన సామాగ్రి బూడిదైనట్లు తెలుస్తోంది. శుభకార్యాలకు వాడే ప్లాస్టిక్ పూలు, డెకరేషన్ సామాగ్రికి కెమికల్ పూత ఉండటంతో మంటలు క్షణాల్లో గోదాం అంతా విస్తరించాయి. సుమారు రెండు గంటల పాటు మంటలు భారీ ఎత్తున ఎగిసిపడటంతో ఆ ప్రాంతమంతా దట్టమైన నల్లటి పొగ కమ్మేసింది. పొగ ప్రభావంతో స్థానికులు ఊపిరి ఆడక ఇబ్బంది పడ్డారు. పక్క ఇళ్లకు వ్యాపించిన మంటలు

గోదాం పక్కనే ఉన్న ఒక నివాస గృహానికి కూడా మంటలు అంటుకోవడంతో బాధితులు ప్రాణభయంతో రోడ్లపైకి పరుగులు తీశారు. పరిస్థితిని గమనించిన విద్యుత్ అధికారులు వెంటనే శివరాంపల్లి వ్యాప్తంగా విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. అనుమతులు లేవంటూ స్థానికుల ఆగ్రహం ఈ ప్రమాద స్థలంలో అగ్నిమాపక సిబ్బందితో పాటు హైడ్రా బృందాలు చేరుకుని మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమించాయి. అయితే, నివాసాల మధ్య ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇలాంటి ప్రమాదకర గోదాంలను ఎలా నిర్వహిస్తారని స్థానికులు అధికారులను నిలదీస్తున్నారు. అధికారులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## హిందూ సమాజం ఐక్యంగా ఉండాలి: రామకృష్ణ హిల్స్ కమిటీ

- ఈ నెల 19న భారీ సమ్మేళనం
- ఘనంగా పోస్టర్ ఆవిష్కరణ

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 12 ( వార్త వేదిక సూర్య )

స్థానిక బాబుల్ రెడ్డి నగర్ ఉప బస్తీ అయిన రామకృష్ణ హిల్స్‌లో ఆదివారం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ నెల 19వ తేదీన నిర్వహించ తలపెట్టిన 'హిందూ సమ్మేళనం' కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను బస్తీ కమిటీ సభ్యులు ఆదివారం ఉదయం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ, సమాజంలో ధార్మిక చింతన పెంపొందించడానికి మరియు హిందూ బాంధవులందరినీ ఒకే తాటిపైకి తీసుకురావడానికి ఈ సమ్మేళనం వేదిక కానుందని తెలిపారు. ధర్మ రక్షణే ధ్యేయంగా జరగనున్న ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. 19న జరిగే ఈ కార్యక్రమానికి పరిసర ప్రాంతాల నుండి హిందువులు భారీ సంఖ్యలోబస్తీలోని యువత, పెద్దలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమ విజయానికి కృషి చేయాలని కోరారు.

## గుర్తింపు పత్రాల అవగాహన కోసం నిర్వహించిన SIR 2026 హెల్ప్ క్యాంప్ లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ డా. హేమ సామల

సికింద్రాబాద్, ఎప్రిల్ 12(వార్త వేదిక సూర్య)



మహ్మద్ గూడా జామ్ జామ్ ప్యాలెస్ వద్ద జరిగిన ంఱతీ 2026 అవగాహన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ డా. హేమ సామల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశం ప్రజల గుర్తింపు పత్రాలపై అవగాహన పెంచడం మరియు అవసరమైన డాక్యుమెంట్లు సిద్ధం చేసుకునేందుకు సహాయం చేయడం లక్ష్యంగా నిర్వహించిన ూ×= 2026 హెల్ప్ క్యాంప్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఆజాద్ సోషల్ సర్వీస్ సొసైటీ వంటి సామాజిక సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రభుత్వ విధానాలు మరియు గుర్తింపు నమోదు ప్రక్రియలకు సంబంధించిన మార్గదర్శకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. క్యాంప్‌లో పాల్గొన్న వారికి తమ మరియు కుటుంబ సభ్యుల గుర్తింపు పత్రాలు సక్రమంగా ఉండేలా సూచనలు ఇచ్చారు. అలాగే భవిష్యత్తులో ప్రభుత్వ సేవలు పొందడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు అవసరమైన పత్రాలపై మార్గదర్శకాలు అందించారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన బైతుల్ మల్ కమిటి సభ్యులను ఆమె అభినందించారు ఈ కార్యక్రమంలో బైతుల్ మాల్ కమిటీ సభ్యులు అజీజ్,మొయినుద్దీన్,జాకీర్, అక్రమ్ పాల్గొన్నారు

# ఆధిక లాభాలు & కాష్ బ్యాక్ ఆఫర్ల పేరుతో ప్రజలను నమ్మించి మోసం




నల్గొండ టౌన్ ఏప్రిల్ 12(వాస్తవ సూర్య)
2016 సంవత్సరంలో పుణె నగరశీ, మహారాష్ట్ర రాష్ట్రం కు చెందిన “వినోద్ తుకారాం ఖుటే” అనే వ్యక్తి ఎ౯ూూ ఎఱతీఱఖశ్రీ ×ఙవశ్రీశ్రీఅస్త్రవఅఎవ్రాఖఎఎవత్ ూ౦ఎ౯వఎ (ఎ౯ూూ) అనే వాలెట్ యాప్ ను ప్రారంభించాడు. 2018లో ఈ సంస్థను ఎ౯ూూ +తీశీబజూ శీట జశీఎజూఖఅఅవం గా మార్చి, వివిధ రకాల సేవల పేర్లతో ఆధిక లాభాలు ఉ కాష్ బ్యాక్ ఆఫర్ అంటూ ఆన్లైన్ లో విస్తృతముగా ప్రచారం చేసి, తన ఏజెంట్ల, ఎగ్జిక్యూటివ్, సీనియర్-ఎగ్జిక్యూటివ్, వైస్ ప్రెసిడెంట్, ప్రెసిడెంట్, డవెలప్మెంట్ డైరెక్టర్ లు ద్వారా కొన్ని వందల కోట్ల పెట్టుబడులు పెట్టించి, వారికి పెట్టుబడి పెట్టిన డబ్బులు తిరిగి ఇవ్వకుండా ప్రజలను నమ్మిశీచి మోసం చేసినారు. నిన్నటి రోజు తేదీ 11-04-2026 మధ్యహనం 02:00 గంటలకు నల్గొండ పట్టణంలోని లక్ష్మి గార్డెన్స్ సమీపంలో కలిసి “ఔూఎజు” అనే కొత్త కంపెనీలో పాత కస్టమర్లు మళ్లీ 1,00,000/- పెట్టుబడి పెడితే, పాత డబ్బులు కూడా తిరిగి వస్తాయని చెప్పి మళ్లీ మోసం చేయాలని యత్నించారు. ఈ సమాచారం అందుకున్న నల్గొండ రూరల్ పోలీసులు అక్కడికి చేరుకుని నిందితులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి 10 సెల్ ఫోన్లు సీజ్ చేశారు.

అరెస్ట్ చేసిన నిందితులు :
1) కానాల లక్ష్మీనారాయణ రావు -- వనస్థలిపురం, హైదరాబాద్.
2) పున్నం బాలకృష్ణ -- మర్రూర్ గ్రామం, నకిరేకల్ మండలం.
3) ఉయ్యాల శ్రీనివాస్ -- ఏలికట్టే గ్రామం, చిట్యాల మండలం.
4) కురాకుల రమేష్ -- నల్గొండ పట్టణం.
5) గాజుల మహేష్ -- దోరేపల్లి గ్రామం, కనగల్ మండలం.
6)కోల కుశలయ్య -- కాకుల కొండారం గ్రామం, నల్గొండ మండలం.
7) మాదగొని సైదులు -- శ్రీరామ్ నగర్ కాలనీ, నల్గొండ పట్టణం.
8)ముడుసు ఉమా శంకర్ -- మునుకుంట్ల గ్రామం, కట్టంగూర్ మండలం.
9)ఓరుగంటి శంకర్ -- అప్పాజీపేట గ్రామం, నల్గొండ మండలం.
10)గుడపూరి లింగస్వామి ఏ గూడూరు అఖిల్ -- కట్టంగూర్ మండలం.

పరారీలో ఉన్న ప్రధాన నిందితులు:
1) వినోద్ తుకారాం ఖుటే -- జజుూ, ఎ౯ూూ +తీశీబజూ శీట జశీఎజూఖఅఅవం
2) సుమిత్ పురాంక్ -- డైరెక్టర్
3) కల్యాణ్ చక్రవర్తి -- సౌత్ ఇండియా డెవలప్మెంట్ డైరెక్టర్
4) గుమ్మల సత్యనారాయణ -- డైరెక్టర్
5) గుమ్ముల అభినాష్-- డైరెక్టర్,



**ప్రజలకు విజ్ఞప్తి :-**
సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశ పెట్టుకోవద్దు --ఆన్లైన్ పెట్టుబడుల పేరుతో మోసాలకు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఇటీవల కాలంలో సోషల్ మీడియా, మొబైల్ యాప్‌లు, వెబ్‌సైట్ల ద్వారా “తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు”, “పెట్టిన డబ్బు రెట్టింపు”, “రోజుకు భారీ ఆదాయం” వంటి ఆకర్షణీయమైన ప్రకటనలతో ప్రజలను మోసం చేసే ఘటనలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా యువత, ఉద్యోగార్థులు మరియు మధ్య తరగతి ప్రజలు త్వరగా డబ్బు సంపాదించాలని ఆశపడే వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని మోసగాళ్లు వివిధ పద్ధతుల్లో వల వేస్తున్నారు. ఈ మోసగాళ్లు మొదట చిన్న మొత్తంలో లాభాలు చూపించి నమ్మకం కలిగించి, తరువాత పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టమని ప్రోత్సహిస్తారు. డబ్బు పంపించిన తర్వాత వారు సంప్రదింపులు నిలిపివేయడం లేదా ఖాతాలను మూసివేయడం జరుగుతోంది. కాబట్టి సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో ఆన్‌లైన్ పెట్టుబడులు పెట్టడం వల్ల ఆర్థిక నష్టం మాత్రమే కాకుండా మానసిక ఒత్తిడికి కూడా గురయ్యే అవకాశం ఉంది. కాబట్టి ఇలాంటి మోసాల పట్ల ప్రజలు, యువత జాగ్రత్తగా వ్యవహరించాలి, ఎవరైనా ఇలాంటి మోసలకు పాల్పడితే తక్షణమే సమీప పోలీస్ స్టేషన్‌ను తెలియజేయాలని అడిషనల్ ఎస్పి అన్నారుఈ కేసును నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి గారి పర్యవేక్షణలో ఇట్టి కేసులో నిందితులను అరెస్ట్ చేసిన నల్గొండ ×× టౌన్ సిఐ వి. రాఘవ రావు, నల్గొండ రూరల్ ఎస్ఐ సైదా బాబు మరియు వారి సిబ్బందిని నల్గొండ ఎస్పి గారు అభినందించారు.



## మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యుల కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల TVAEJAC రాష్ట్ర నాయకత్వం కలిసి కార్మికుల సమస్యలను విన్నవించుకోవడం జరిగింది

నల్గొండ టౌన్ ఏప్రిల్ 12 (వార్తవేదిక సూర్య)
ఉద్దేశించి మీ యొక్క డిమాండ్లు, సర్వీసు నిబంధనలో మార్పు మరియు మిగతా సమస్యలు త్వరలో పరిష్కారం అవుతాయని సుముఖతతో మాట్లాడటం జరిగింది ఇట్టి విషయం ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్విద్యుత్ శాఖ మంత్రి బట్టివిక్రమార్క ఇంధన శాఖ కార్యదర్శి నవీన్ మిట్టల్, ఙూూ చర్చిస్తానని, మీ కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతామని హామీ ఇవ్వడం జరిగింది.
ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ం౯ూజుజీూజ చైర్మన్ ూ.సతీష్ రెడ్డి, కన్వీనర్ ూ.సాయిలు, బాల్ రెడ్డి, వెంకట్ నాయక్, జలీల్, నవీన్, ఉమ్మడి నల్లగొండ జిల్లా జీూజ చైర్మన్ జిట్టబోయిన లింగస్వామి, వీ.చంద్రశేఖర్ రెడ్డి, దీ.సహదేవ్, దర్శనం జానయ్య, దేవులపల్లి రవి కుమార్, మాచర్ల కిరణ్ కుమార్, అద్దంకి వెంకన్న, విశ్వ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

### -దైవ చింతనతో మానసిక ప్రశాంత బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్





దేవరకొండ ఏప్రిల్ 12 ( వార్తా వేదిక సూర్య):-
ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం చింతపల్లి చింతపల్లి శ్రీ సాయి సన్నిధిలో 108 గరుకు స్తంభాల స్థాపన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సాయిబాబా అనుగ్రహం పొందాలి అని ఆయన అన్నారు.దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# చిన్నారి భావన వైద్య ఖర్చులకు కేఎంపి హెల్పింగ్ హాండ్స్ 15 ఆర్థిక సహాయం

### ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం అభినందనీయం సర్పంచి పసునూరి యుగేందర్ రెడ్డి




దేవరకొండ ఏప్రిల్ 12 ( వార్త వేదిక సూర్య ):-
ఆపదలో ఉన్నవారికి కేఎంపి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో అధిక సహాయాన్ని అందించి చేయూతనివ్వడం అభినందనీయమని కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు. దేవరకొండ పట్టణం ఆరో వార్డుకు చెందిన దువ్వ ప్రవీణ్ కుమార్ నాలుగు సంవత్సరాల కుమార్తె ఇటీవల అనారోగ్యానికి గురైంది. దీంతో కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులను ఆర్థిక సహాయాన్ని కోరారు. ఆదివారం భావన వైద్య ఖర్చుల నిమిత్తం కేఎంపి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో సేకరించిన 15వేల రూపాయలను సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి చేతుల మీదుగా అందించారు. నిరుపేద కుటుంబం కావడంతో మీలోఫర్లో వైద్యం చేయించుకోవడం, హెల్పింగ్ హాండ్స్ వారికి ఆర్థిక సహాయం అందించడం హర్షనీయమన్నారు. చిన్నారి భావన త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి,కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు భగవంతుడిని ప్రార్థించారు. ఈ సందర్భంగా దువ్వ ప్రవీణ్ సంస్థ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరుకొండ రాము, కూన భానుచందర్, పిల్లి మల్లేష్(సి ఎ), బొడ్డుపల్లి మల్లికార్జున్, పొగాకు మల్లేష్ యాదవ్, గిరి వెంకటయ్య, అందుగుల పరమేష్, సదానందం, కుంభం గిరి, ఎండి లతీఫ్, ఆడెపు సతీష్,గోవర్ధన్, సుబ్బు,భూతరాజు అంజన్ కుమార్, గుండెబోయిన రవి, కేసాని రాజు, శీను నాయక్ తదితరులు పాల్గొన్నారు

## తాటికల్లు విద్యార్థికి రాష్ట్రస్థాయిలో నాలుగో ర్యాంకు



నల్గొండ టౌన్ (వార్త వేదిక సూర్య):
ఇంటర్ ఫలితాల్లో నకిరేకల్ మండలం తాటికల్ గ్రామానికి చెందిన సిరికొండ రవీందర్, సిరికొండ భగత్ ఉత్తమ ప్రదర్శన కనబరిచాడు. మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో మొత్తం 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంక్ లో నిలిచాడు.
సామాన్య, మధ్యతరగతి కుటుంబానికి చెందిన భగత్ శ్రీనెస్త నుంచి పదవ తరగతి వరకు నల్లగొండలోని ఎస్ పీఆర్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించాడు. ఇంటర్మీడియట్ హైదరాబాదులోని రావిర్యాల నారాయణ జూనియర్ కళాశాలలో చదువుతున్నాడు.
ఈ సందర్భంగా భగత్ మాట్లాడుతూ.. ఐఐటీ తన లక్ష్యమన్నారు. భగత్ రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించడంతో కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# తెలంగాణా షెడ్యూల్డ్ క్యాస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 12 (వార్తా వేదిక సూర్య )
తెలంగాణా షెడ్యూల్డ్ క్యాస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు చెందిన ప్రస్తుత,గత బాడీ మెంబర్స్ అందరూ హైదరాబాద్‌లోని జైభీమ్ భవన్, వీర నగర్, చింతల్ బస్తి వద్ద సమావేశమయ్యారు. ఈ కార్యక్రమాన్ని మీసాల సైదులు (సెక్రటరీ జనరల్) ఆధ్వర్యంలో నిర్వహించారు. సంఘంలోని కొందరు సభ్యులు రిటైర్ అవడం, కొత్త నాయకత్వ అవసరం ఉన్న నేపథ్యంలో, సంఘాన్ని పునర్వ్యవస్థీకరించాల్సిన అవసరం పై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ సి, ఎస్ టి ఉద్యోగులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న దీర్ఘకాల సమస్యల పై విస్తృతంగా చర్చించబడింది. అదేవిధంగా జిల్లా స్థాయిలో కొత్త కమిటీల నియామకం అవసరాన్ని కూడా సమావేశంలో ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో, అడ్వైజర్స్ మరియు ఎక్స్-కమిటీ మెంబర్స్ సమక్షంలో తెలంగాణా షెడ్యూల్డ్ క్యాస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**నూతన కార్యవర్గ సభ్యులు:**
అధ్యక్షులు: జి. మధుసూదన్ రావు,ఉపాధ్యక్షులు:బండి భీమ్,సెక్రటరీ జనరల్: మీసాల సైదులు, జాయింట్ సెక్రెటరీస్:యం. పల్లవి, యస్. నరసింహులు, బి. శంకర్ బాబు, ఆర్. సంపత్ కుమార్, బి. రమేష్ కుమార్, ఆర్గనైజేషన్ సెక్రెటరీస్: గోరటి అరుణ,
భూరం అభినవ్, కె. సరళ, విద్యా సాగర్. కోశాధికారి: యస్. విజయకృష్ణ ఎక్సిక్యూటివ్ మెంబర్స్:
భోదిశ్రీ, యం. బాబురావు, యం. కేశవులు, డి. శ్రీనివాస్ రావు, డి. వెంకటేశ్వరరావు, కె. రమేష్ బాబు, బి. నరసింహారావు, ఆర్. కృష్ణ ఈ ఎన్నికలు తెలంగాణా షెడ్యూల్డ్ క్యాస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు చెందిన ప్రీవియస్ సెంట్రల్ బాడీ మెంబర్స్ మరియు అడ్వైజర్స్ అయిన కె. యాదగిరి (మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్), టీ. పద్మరావు (మాజీ ప్రెసిడెంట్), యస్. ఎల్లన్న (మాజీ ఉపాధ్యక్షులు)



## నూతన వధూ వరులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్

దేవరకొండ ఏప్రిల్ 12 ( వార్తా వేదిక సూర్య ):-
పోలేపల్లి ఆ రోడ్డు వద్ద ధనలక్ష్మి కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన కాచురాజు పల్లి కి చెందిన ఉప్పు నుంతల పెద్ద గోళ్ళ అంజయ్య కుమారుడి వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బొమ్ము గోవింద్. బొమ్మ రాజు.. పూల్లయ్య సత్య నారాయణ. తదితరులు పాల్గొన్నారు

## రాచకొండ వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న కేతావత్ భిల్యా నాయక్

దేవరకొండ ఏప్రిల్ 12 ( వార్త వేదిక సూర్య):-



తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం అధ్యక్షులు శ్రీ లక్ష్మీ బిన్ని మోడ్రన్ రైస్ మిల్ యజమాని రాచకొండ కిష్టయ్య కూతురు మానస -- సంతోష్ కుమార్ వివాహం పెద్ద అంబర్ పేట నిది కన్వెన్షన్ హాల్లో జరుగగా అట్టి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ ఈ కార్యక్రమంలో మన్సురా బాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి,కేతావత్ నర్సింహ నాయక్, జైపాల్ నాయక్,మహేష్ తదితరులు పాల్గొన్నారు

## గుత్తా వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న కేతావత్ భిల్యా నాయక్

దేవరకొండ ఏప్రిల్ 12 ( వార్తా వేదిక సూర్య ):-



గుత్తా శ్రీదర్ రెడ్డి కూతురు అముల్య రెడ్డి --రాజశేఖర్ రెడ్డి గార్ల వివాహం పెద్ద అంబర్ పేట్ లోని వి.ఆర్.సి కన్వెన్షన్ లో జరుగగా అట్టి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి,కేతావత్ నర్సింహ నాయక్, జైపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

## నూతన వదువరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ ఏప్రిల్ 12 ( వార్త వేదిక సూర్య ):-



చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన చాట్ల రాములు కుమారుడు పర్వతాలు-నవ్య ల వివాహం మాల్ శ్రిసాయి పంక్షన్ హాల్ లో,రత్నాల జంగయ్య కుమారుడు వేణు-అపూర్వ గార్ల వివాహం ఎస్ వి ఆర్ పంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకలలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్,అక్రం యాదవ్,పరమేష్, నిరంజన్ గౌడ్, రామకృష్ణ,పాండు రంగారావు,మల్లేష్ యాదవ్,గిరి యాదవ్, నర్సింహ నాయక్, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## వివాహా మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జాలే నరసింహారెడ్డి తిలక్

దేవరకొండ ఏప్రిల్ 12 ( వార్త వేదిక సూర్య):-
ఆదివారం రోజున చందంపేట మండలంలోని చిత్రియాల గ్రామానికి చెందిన శ్రీ కొండోజు స్వప్న శ్రీనివాసచారి గార్ల కుమార్తె మరియు దమ్మోజీ వరమ్మ వెంకటాచారి గార్ల కుమారుడు (సౌమ్య నవీన్ చారి)ల దేవరకొండ పట్టణంలోని సాయి రమ్య ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన పిసిసి సభ్యులు పిఎసిఎస్ మాజీ చైర్మన్ జాలే నరసింహారెడ్డి తిలక్ రెడ్డి ఈ కార్యక్రమంలో వివిధ అనుబంధ సంఘాల ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు యువజన కాంగ్రెస్ నాయకులు మరియు చిత్రియాల గ్రామ ప్రజలు పాల్గొన్నారు

సంచిక: 317 వార్త వేదిక సూర్య
హైదరాబాద్ సోమవారం, ఏప్రిల్ 13, 2026




## అద్భుత విజయాన్ని సాధించిన నల్గొండ లిటిల్ ఫ్లవర్ గర్ల్స్ జూనియర్ కాలేజ్ విద్యార్థినులు

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 12 (వార్తా వేదిక సూర్య )

నల్గొండ లిటిల్ ఫ్లవర్ గర్ల్స్ జూనియర్ కాలేజ్ విద్యార్థినులు 2026 సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో అద్భుత విజయాన్ని సాధించారు. ఎం.పి.సి, బై.పి.సి , సి.ఇ.సి విభాగాలలో చదివిన విద్యార్థినులు అత్యుత్తమ మార్కులు సాధించి కళాశాల ప్రతిష్ఠను మరింత పెంచారు. ఈ విజయానికి కృషి చేసిన ప్రిన్సిపాల్, అధ్యాపక బృందానికి, తల్లిదండ్రులకు కళాశాల యాజమాన్యం హృదయపూర్వక అభినందనలు తెలియజేసింది. విద్యార్థినుల క్రమశిక్షణ, కఠినమైన శ్రమ మరియు ఉపాధ్యాయుల సమర్థ మార్గదర్శకత ఈ విజయానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ, లిటిల్ ఫ్లవర్ గర్ల్స్ జూనియర్ కాలేజ్ నల్గొండ ప్రిన్సిపాల్

వారి ఉన్నత విద్యాభ్యాసానికి శుభాకాంక్షలు తెలియజేసారు.

## ఇంటర్ ఫలితాల్లో నారాయణ జూనియర్ కళాశాల ఘన విజయం

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 12 (వార్తా వేదిక సూర్య )



ఆదివారం విడుదలైన తెలంగాణ ఇంటర్ ఫలితాల్లో, నల్గొండలోని నారాయణ జూనియర్ కళాశాల రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలతో విజయ పతాకాన్ని ఎగురవేసింది. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అత్యధిక మార్కులు- సాధించిన మా విద్యార్థులు.

జె.ఆర్-ఎం.పి.సి : బి. సింధు (468/470), వి. శ్రీ వర్షిత (468/470), వి. దేవి శ్రీ (467/470), జి. వాగ్దేవి (467/470), జె. తరుణి, ఆర్. మేఘన (466/470), పి. రుతిక్ (466/470), షోయబ్ (466/470).

జె.ఆర్-బై.పి.సి : సిహెచ్. మీనాక్షి (436/440), ఎండి.నుజాహత్ (435/440).

అలాగే, మొదటి సంవత్సరంలో 50 మంది 400 కంటే ఎక్కువ స్కోర్ సాధించారు.

ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన మా విద్యార్థులు.

ఎస్.ఆర్-ఎం.పి.సి : ఎ. సింధు (996/1000) (రాష్ట్ర ప్రథమం), ఎ. శ్రీవల్లి (991/1000).

ఎస్.ఆర్-బై.పి.సి: వి. పూజిత (992/1000).

అలాగే, రెండవ సంవత్సరంలో 20 మంది 980 మార్కులకు పైగా సాధించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరించి, అభినందించింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, విద్యార్థులు, డీన్, ఏజీఎం, ప్రిన్సిపాల్, ఏఓ, వైస్ ప్రిన్సిపాల్, కళాశాల అధ్యాపక బృందం మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 12 (వార్తా వేదిక సూర్య )



ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఐదవ ద్వైవార్షిక సమావేశం నల్లగొండలోని రెన్సీ ఫంక్షన్ హాల్ లో అంబేద్కర్ జయంతి కార్యక్రమము ఘనంగా పోస్టల్ ఎంప్లాయిస్ నిర్వచించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా నల్లగొండ పోస్ట్మాస్టర్ స్వర్ణలత సెక్రెటరీగూగుల్ శంకర్ నాయక్ ముఖ్యఅతిథిగా. చలపతిగిరి, కొడంగల్ యాదయ్య. గోవర్ధన్ పాల్గొని మాట్లాడుతూ.. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని అన్నారు. ఉద్యోగులందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అంబేద్కర్ సంస్కరణలను, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.నల్గొండ పరిధిలో పోస్ట్మాస్టర్ లు అంకులయ్య. తోడేటి వీర స్వామి.. ప్రసాద్. అరుణ కుమారి సుదర్శన్.. నాగేష్. గ్రామీణ తపాలా ఉద్యోగుల నాయకులు బెల్లం రామస్వామి రామస్వామి వెంకటయ్య యాదయ్య లక్ష్మీనరసింహ. కే కవిత.. నూతనంగా ఎన్నికైన కోశాధికారిగా పోచంపల్లి ఎస్ఓ కె. మారయ్య ఎన్నికైనారు ఈ కార్యక్రమము నల్గొండ. ఉమ్మడి జిల్లా నుండి తరలివచ్చినారు జయంతి కార్యక్రమంలో ఏప్రిల్ జన్మించిన మహనీయులందరినీ స్మరించుకుంటూ ఎస్సీ ఎస్టీ యూనియన్ నేడు నూతనంగా బాడీ ఎన్నుకున్నారు అనంతరం నూతన కమిటీని ఘనంగా సన్మానించారు.

# అమ్మనబోలు స్టూడెంట్ ఫౌండేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 12 (వార్తా వేదిక సూర్య )

నార్కట్పల్లి మండలంలోని అమ్మనబోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో అమ్మనబోలు స్టూడెంట్ ఫౌండేషన్ నూతన కార్యవర్గమును ఎన్నుకోవడం జరిగినది అని అమ్మనబోలు పాఠశాల పూర్వపు వ్యాయామ ఉపాధ్యాయులు అమ్మనబోలు స్టూడెంట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చైర్మన్ చింతకాయల పుల్లయ్య గారు తెలిపారు.

అమ్మనబోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009 బ్యాచ్ నుండి 2020 బ్యాచ్ వరకు చదువుకున్న 11 బ్యాచ్ల లో ఉన్న 2000 మంది విద్యార్థినీ విద్యార్థులతో ఏర్పాటు చేసుకున్న అమ్మనబోలు స్టూడెంట్ ఫౌండేషన్ అధ్యక్షులుగా జటంగి లింగస్వామి , ప్రధాన కార్యదర్శిగా బత్తుల ఉమారాణి, కోశాధికారిగా వల్లాజీ శివకుమార్, ముఖ్య సలహాదారులుగా ఎల్లంకి నవీన్, ఉపాధ్యక్షులు,సంయుక్త కార్యదర్శులు, ప్రచార కార్యదర్శులు , కార్యనిర్వాహక సభ్యులుగా, జై మహేష్, టి మహేష్,డి ప్రశాంత్, ఏ శిరీష, సిహెచ్ సునీత, ఎస్ స్వాతి, కె నవీన్,జక్క శివ, రాపోలు శివ, కే శంకర్,భాను,ఎన్ గణేష్,పారిజాత, ఎస్కే అన్వర్,ఎస్ సునీల్, వి శ్రీకాంత్, ఏ ఉపేందర్, డి గణేష్, జె స్వామి, ఏ రమ్య, వి అనుష, ఎస్ తేజ, కే శ్రవణ్, ఎల్ శంకర్,పి రాజ్యలక్ష్మి, జే శ్రవణ్, బి మణికంఠ, శివ, కే సాయికృష్ణ లను ఎన్నుకున్నారు.



అనంతరం ఫౌండేషన్ సభ్యులు అయిన బాసాని హరీష్ సతీమణి అనారోగ్యం తో రెండు రోజుల క్రితం అకాల మరణం పొందగా వారికి ఉన్నటువంటి 45 రోజుల చిన్న పాప తల్లిపాలకు దూరమైనందున, ఆ పాపకి పాల ఖర్చుల నిమిత్తం తక్షణ సహకారంగా 5000 రూపాయలను ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో శేఖర్,సాయికుమార్, గణేష్,నరేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## విజయకేతనం ఎగురవేసిన చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు







నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 12 (వార్తా వేదిక సూర్య )

ఆదివారం వెలువడిన ఇంటర్ పరీక్ష ఫలితాలలో చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను ఏ నవ్య శ్రీ 467, కే శ్వేత 466 సిహెచ్ వాగ్దేవి 465, ఏ శివాని 463, టి అమృత వర్షిని 463.. బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను జి స్వాతి 434 టి వర్షిని 431 జి హారిక 430. ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగంలో 1000 మార్కులకు గాను ఎం ప్రసన్న కుమారి 988, అమతుల్ రెహమాన్ ఆత్ర 986, క్రిస్టియాన 985. ఎంపీసీ విభాగంలో ఎం ప్రవళిక 987, జై మల్లీశ్వరి 976, ఏం రక్షిత 974,కే సంపత్ 972 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ జి వెంగళరావు, డైరెక్టర్స్ టి సురేందర్ రెడ్డి, జి మల్లికార్జున్, టి నరేందర్ రెడ్డి, ఎస్కే అన్సారీ మరియు అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు అభినందించారు.

## అత్యుత్తమ ప్రతిభ కనబరిచి న శ్రీ వేదాంత జూనియర్ కాలేజ్ విద్యార్థులు

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 12 (వార్తా వేదిక సూర్య )

ఆదివారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో శ్రీ వేదాంత జూనియర్ కాలేజ్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నల్గొండలో అత్యధికంగా పాస్ పర్సంటేజ్ ని సాధించారు. ఇంటర్ సెకండియర్ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను ఏం దివ్య 993, బి మీనాక్షి 981. బైపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను ఎం రేణుక 980, టీ వైష్ణవి 977 మార్కులు సాదించారు. మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను పి క్రాంతి శ్రీ 465, ఎం శివాని 464, పి ప్రణీత 461. బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను కే నవ్య 430, డి నిరూపమ 427 మార్కులు సాదించారు. అద్భుత ఫలితాలను సాధించిన మా విద్యార్థినీ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ మరియు కరస్పాండెంట్ తోట శ్రీనివాసరావు, అధ్యాపక బృందం రఘు, సైదులు, కృష్ణ, రాంబాబు, రామలింగయ్య పాల్గొన్నారు. ఇంతటి ఘన విజయం సాధించడానికి కృషిచేసిన అధ్యాపక బృందానికి, విద్యార్థులకు సహకరించిన తల్లిదండ్రులకు యాజమాన్యం వారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు..



# ఇంటర్ ఫలితాల్లో ఎస్ఆర్ ప్రభంజనం



నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 12 (వార్తా వేదిక సూర్య )

బైపీసీ విభాగము లో 995,994 ఎంపీసీ విభాగం లో 992 ,991 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంక్ నల్లగొండ, ఏప్రిల్ 11: రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఎస్ఆర్ నల్లగొండ పీజేసీ బ్రాంచ్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించారు. ఎంపిసి ఫస్ట్ ఇయర్ లో జీలకుంట్ల నమిక (2650102662), ఆకవరం శివాని (2650104054)విద్యార్థినులు 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంకు లు సాధించారు. అదే విధంగా కొలగట్ల నవనీత (2650104924)కు 466, శీలం నిశాంత్ (2650100801)కు 465, శ్రీ చరణ్ (2650100860)కు 465, కొప్పు కృత్య(2650104201)కు 465, జోగు మధు కిషోర్ (2650101502) 465 మార్కులు సాధించి ప్రతిభ కనబర్చారు. అదే విధంగా బైపిసి 1స్ ఇయర్ లో పసుపులేటి కిర్తన(2650102822)440 మార్కులకి గాను 437 మార్కులు సాధించి స్టేట్ ర్యాంకు సాధించింది. అదే విధంగా కన్నెకంటి శ్రీనిధి (2650104291)436, వేముల వికాస్ (2650101813)కి 434, మేక సౌమ్య (2650106629) 432 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో 1000 మార్కులకు గాను నర్సింగ్ సాయి కిరణ్ (2650204298) 995 మార్కులు సాధించి స్టేట్ అత్యుత్తమ ర్యాంక్ సాధించారు. అలకుంట్ల హారిక (2650204459)కు 994, ఎంపీసీ విభాగంలో ఎర్ర మాద జ్ఞానేశ్వర్ (2650205668) 992 మార్కులు సాధించాడు. వీరమళ్ళ రమ్య (2650205302)991, కాసర్ల శ్వేత(2650205013)కు 990, గంధమల్ల విష్ణు వర్ధన్(2650203954)988, పువటి సాయి ప్రతాప్ (2650200355) 987 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబర్చారు. విద్యార్థులను ఎస్ ఆర్ విద్యా సంస్థల చైర్మన్ ఏనగందుల వరదారెడ్డి, డైరెక్టర్ సంతోష్ రెడ్డి సీఈఓ సురేందర్ రెడ్డి, ఎకడమిక్ డీన్ భరత్ రెడ్డి నల్లగొండ జోనల్ ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ మనోజ్ రెడ్డి అధ్యాపకులు అభినందించారు.



## వంద శాతం ఉత్తీర్ణత సాధిచి తమ సత్తా చాటిన కె. జి.బి.వి గుర్రంపోడ్ విద్యార్థినులు

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 12 (వార్తా వేదిక సూర్య )





ఆదివారం విడుదల చేసిన ఫలితాలలో కె . జి.బి.వి గుర్రంపోడ్ విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించడం జరిగిందని కె . జి.బి.వి గుర్రంపోడ్ స్పెషల్ ఆఫీసర్ విజయ శ్రీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ విద్యా సంవత్సరము ఇంటర్మీడియట్ కంప్యూటర్ సైన్స్ గ్రూప్ ను ప్రారంభించడం జరిగిందని ఆమెతెలిపారు. ఈ మొదటి విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ కంప్యూటర్ సైన్స్ గ్రూపులో విద్యనభ్యసించుచున్న విద్యార్థులు టి. అశ్విని 458/500 మార్కులు, పి. మౌనిక 456/500 మార్కులు సాధించారుని అన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో మోడల్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

వలిగొండ : ఏప్రిల్ 12 (వార్తా వేదిక సూర్య)




తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో వలిగొండ మండల పరిధిలోని లోతుకుంట గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్/కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరం ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 97 మందికి గాను 81 మంది ఉత్తీర్ణత సాధించినారు. మొదటి సంవత్సరం విద్యార్థులు 104 మందికి గాను 52 మంది ఉత్తీర్ణత సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ రయిసున్నీసా బేగం తెలియజేశారు.

ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో ఎస్.కె మున్నీర్ పాష 988(1000), బైపిసి గ్రూపులో లిఖిత కామిని 986(1000), సీఈసీ గ్రూపులో పి. పావని 944(1000) అదేవిధంగా మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో కె. అక్షిత 441(470), బైపీసీ గ్రూపులో ఎం. శృతి 412 (440), సీఈసీ గ్రూపులో వై ఉష 420 (500)లు అత్యధిక మార్పులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు. వీరిని అధ్యాపక బృందం అభినందించారు.

# మూగబోయిన మధుర స్వరం..



## దిగ్గజ గాయని ఆశా భోంస్లే కన్నుమూత..

## ప్రముఖుల నివాళులు

## భారతీయ సినిమా దిగ్భ్రాంతి

భారతీయ సినీగీతానికి సరిగమలతో సొగబులద్దిన గాన సరస్వతీ అవతారాన్ని చాలించింది. దశాబ్దాలపాటు తన గాన మాధుర్యంతో శ్రోతల్ని మంత్రముగ్ధుల్ని చేసిన ఆ గొంతు మూగబోయింది. అఖిలభారతావనిని ఓలలాడించిన ఆ అద్భుత గానం ఇక మనకు వినిపించదు. అవును.. 20కి పైగా భాషల్లో వేలాది పాటలు పాడిన సినీసంగీత సామ్రాజ్ఞి ఆశాభోంస్లే కన్నుమూశారు.

92 ఏండ్ల ఆశా భోంస్లే ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తుదిశ్వాస విడిచారు. ఛాతిలో ఇన్ఫెక్షన్ కారణంగా ఊపిరి తీసుకోవడం కష్టమవ్వడంతో ఆమెను శనివారం రాత్రి ఆస్పత్రిలో చేర్చారు. మల్టీ ఆర్గాన్స్ ఫెయిల్యూర్ కావడంతో చికిత్స పొందుతూ ఆమె మరణించినట్టు వైద్యులు ధృవీకరించారు. ఈ విషయాన్ని ఆశా భోంస్లే కుమారుడు ఆనంద్ భోంస్లే మీడియాకు తెలియజేశారు. సోమవారం సాయంత్రం ముంబైలోని శివాజీ పార్క్‌లో అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు ఆయన పేర్కొన్నారు.

ఆశా భోంస్లేకు అమరగాయని, భారతరత్న లతామంగేష్కర్ స్వయానా అక్క. అలాగే ఉమా, మీనా అనే సోదరీమణులు, హృదయనాథ్ అనే సోదరుడు కూడా ఉన్నారు. 9ఏండ్ల వయసులోనే తండ్రిని కోల్పోయిన ఆశా.. తన అక్క లతా మంగేష్కర్‌తో కలిసి సంగీత కచేరీల్లో పాల్గొని క్లాసికల్, గజల్స్, రొమాంటిక్ పాటలు అలవోకగా పాడేవారు. అలా అక్క లతా దీదీ దారే తన దారీ అయ్యింది.

తెలుగులోనూ చాటిన సత్తా

'పాలు నీళ్లు' చిత్రంలోని 'ఇది మౌనగీతం..' సాంగ్ తెలుగులో ఆశా భోంస్లే పాడిన తొలిపాట. ఆ పాట చాలా పెద్ద హిట్. అలాగే జంధ్యాల 'చిన్నికృష్ణుడు' చిత్రంలో 'జీవితం.. సప్తసాగర గీతం.. వెలుగు నీడల వేదం' పాటకైతే నేటికీ అభిమానులున్నారు. వేటూరి సాహిత్యం, ఆశా భోంస్లే గానం, ఆర్డీ బర్మన్ సంగీతం ఈ పాటను చిరంజీవిని చేశాయి. అలాగే బాలకృష్ణ 'అశ్వమేధం'లోని 'సీతాకాలం ప్రేమకు ఎండాకాలం..' వెంకటేశ్ 'పవిత్రబంధం'లోని 'ఐసాలకిడీ అమ్మమ్మో ఏం వేడీ..', కృష్ణవంశీ 'చందమామ' చిత్రంలోని 'నాలో ఊహలకు.. నాలో ఊసులకు..'.. ఇలా తెలుగులో ఆమె పాడిన పాటలన్నీ శ్రోతల్ని మెప్పించాయి.

అక్కతో వైరం

బాలీవుడ్‌లో ఫిమేల్ సింగర్స్ అంటే ఎక్కువగా వినిపించే పేర్లు లతామంగేష్కర్, అశా భోంస్లే. అగ్ర కథానాయికలకు పాడితే లతా దీదీ పాడాలి. లేకపోతే ఆశా తాయ్ పాడాలి. అంతగా తమ గానంతో శ్రోతల్ని ఆకట్టుకున్నారు ఈ సోదరీమణులు. ఆశా భోంస్లే కెరీర్ మొదలుపెట్టిన సమయంలో లతాజీ టాప్ ప్లేస్‌లో ఉన్నారు. ఈ కారణంగా ఆశాభోంస్లే గాత్రాన్ని లతా మంగేష్కర్‌తో పోల్చి చూసేవారు. అక్క నీడ నుంచి బయట పడి, తనకు తాను ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునేందుకు ఆశా భోంస్లే ఎంతో కష్టపడ్డారు.

లతా, ఆశా అక్కాచెల్లెళ్లే అయినా.. వారిద్దరికీ వ్యక్తిగతంగా పెద్దగా పడేది కాదు. లతామంగేష్కర్ వ్యక్తిగత కార్యదర్శి గణపతిరావు భోంస్లేని పెళ్లాడాలనుకున్న ఆశా నిర్ణయాన్ని లతా మంగేష్కర్‌తో పాటు కుటుంబ సభ్యులంతా నిరాకరించారు. కానీ అందరి మాటనూ కాదని గణపతిరావుని పెళ్లాడటంతో, అక్కాచెల్లెళ్లిద్దరి మధ్య మాటలు లేకుండా పోయాయి. అయినా 1960 నుంచి చనిపోయేంతవరకూ సౌత్ ముంబై గోపాల్‌రావ్ దేశ్‌ముఖ్ మార్గ్‌లోని ప్రభుకుంజ్‌లో ఇద్దరూ ఎదురెదురు ఇండ్లలోనే నివసించేవారు. మాటలు లేకపోయినా కలిసి చాలా పాటలే పాడారు. వీరిద్దరి వైరమే ప్రధాన ఇతివృత్త

హిందీలో 'సాజ్' సినిమా రూపొందింది. అందులో ఆశా భోంస్లేగా షబ్నా ఆజ్మీ నటించగా, అరుణా ఇరానీ లతా మంగేష్కర్ పాత్ర పోషించారు. 'పాట అనేది గొంతులో నుంచి కాదు.. అది ఆత్మ నుంచి రావాలి' అనేవారు ఆశా భోంస్లే. ఆమె మహాగాయని మాత్రమే కాదు. గొప్ప తత్వవేత్త. కష్టసుఖాలను ఒకేలా స్వీకరించే పరిపూర్ణమైన వ్యక్తిత్వం ఆమెది. అది ఆమె పాటలో ప్రతిధ్వనించేది. గాయనిగా ఆమె సృష్టించిన చరిత్ర భావితరాలకు ఓ పాఠ్యాంశం. భౌతికంగా లేకపోయినా.. పాటగా ఆశా తాయ్ ఎప్పుడూ చిరంజీవే.

ప్రముఖుల సంతాపాలు

ఆశా భోంస్లే మరణంపై దేశ రాజకీయ ప్రముఖులంతా సంతాపం తెలియజేశారు. ఆశా జీవితం స్ఫూర్తిదాయకమని ఆమె పాటలు శ్రోతల హృదయాల్లో శాశ్వతమని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు, పశ్చిమ బెం గాల్ ముఖ్యమంత్రి మమ తా బెనర్జీ, శివసేన చీఫ్ ఉద్ధవ్ ఠా క్రే, ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ తదితరులు సంతా పం తెలియజేసిన వారిలో ఉన్నారు.

కసి పెంచిన అవమానం

1947లో 'జాన్ పెహచాన్' చిత్రం కోసం పాట పాడేందుకు ముంబైలోని ఓ ప్రముఖ స్టూడియోకి వెళ్లారు అశా భోంస్లే. ఆమెతోపాటు కిశోర్‌కుమార్ కూడా ఉన్నారు. అప్పటికి ఆయన కూడా ఔత్సాహికుడే. ఇద్దరినీ అర్ధరాత్రి వరకూ కూర్చోబెట్టి చివరికి అవకాశం ఇవ్వకుండా పంపించారు. ఈ ఘటన ఆశాలో కసి పెంచింది. ఈ విషయాన్ని స్వయంగా ఆమే ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ఓపీ నయ్యర్ స్వరాలందించిన 'నయా దౌర్', శంకర్-గణేశ్ సంగీత దర్శకత్వంలో వచ్చిన 'బూట్ పాలిష్' చిత్రాలు అశాని స్టార్‌ని చేశాయి. ఆశా భోంస్లే గొంతులోని గమ్మత్తైన ఒణుకు పాటకే అందాన్ని తెచ్చేది. అది క్లాసికల్ అయినా.. క్యాబరే సాంగ్ అయినా ఆశా భోంస్లే పాడిందంటే హిట్ అయి తీరాల్సిందే. దానికి 'దిల్‌వాలే దుల్హనియా లేజాయేంగే'లోని 'జరాసా జూమ్ లూన్ మే..' సాంగ్ ఓ ఉదాహరణ. ఇలా చెప్పుకొంటూ పోతే లెక్కకు మించిన పాటలున్నాయి ఆమె ఖాతాలో.

పురస్కారాల వెల్లువ

ఒక్క భారతరత్న మినహా ఆశా భోంస్లే అందుకోని పురస్కారం లేదు. 2000లో దాదా సాహెబ్ ఫాల్కే అవార్డును అందుకున్న ఆమెకు 2008లో భారత ప్రభుత్వం పద్మ విభూషణ్ పురస్కారంతో గౌరవించింది. అత్యధిక పాటలను రికార్డ్ చేసిన గాయకురాలిగా ఆమె పేరు గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో ఎక్కింది. 1981లో 'ఉమ్రావ్ జాన్' సినిమాలోని 'దిల్ చీజ్ క్యా హై' పాటకూ, 1986లో 'ఇజాజత్' సినిమాలోని 'మేరా కుచ్ సామాన్' పాటకూ ఉత్తమ గాయనిగా జాతీయ పురస్కారాలను అందుకున్నారు ఆశా భోంస్లే.

అలాగే మహారాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇచ్చే 'మహారాష్ట్ర భూషణ్', పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఇచ్చే 'బంగ విభూషణ్' అవార్డులను కూడా ఆశా భోంస్లే అందుకున్నారు. ఇక ఫిల్మ్‌ఫేర్ అవార్డులు, జీవితకాల సాఫల్య పురస్కారాలైతే లెక్కేలేదు. అంతర్జాతీయ స్థాయిలో గ్రామీ నామినేషన్స్ అందుకున్న తొలి భారతీయ మహిళ కూడా ఆశా భోంస్లేనే. బాయ్ జార్జ్ వంటి అంతర్జాతీయ గాయకులతో కలిసి ఆమె పాటలు పాడారు. దుబాయ్‌లో 'సింగర్ ఆఫ్ ది మిలీనియం' అవార్డును కూడా అందుకున్నారు.

భారతీయ సంగీత ప్రపంచం ఒక అపురూపమైన స్వరాన్ని కోల్పోయింది.. సుమారు ఎనిమిది దశాబ్దాల పాటు తన గానంతో కోట్లమందిని అలరించిన పద్మ విభూషణ్ ఆశా భోంస్లే మరణం నన్ను తీవ్రంగా కలచివేసింది. ఆమె కేవలం గాయని మాత్రమే కాదు. ఒక తత్వవేత్త. భారతీయ చిత్రపరిశ్రమలో ఆమెది ఒక శకం. ఆమె పాడిన పాటలు భావితరాలకు సంగీత పాఠాలుగా నిలిచిపోతాయి. తెలుగులోనూ ఆమె పాడిన మధుర గీతాలు మనందరి హృదయాల్లో చిరస్థాయిగా ఉంటాయి. ఆశా భోంస్లే మరణం భారతీయ కళా జగత్తుకు తీరని లోటు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరకుంటూ, వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

-- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు

ఆశాభోంస్లే గాత్రం భారతీయ సినిమాకు ప్రత్యేకం. ప్రతి పాటకూ గ్రేస్ తీసుకొచ్చిన ఆమెను ఎప్పుడూ ఆరాధిస్తా. భారతీయ సినిమా భర్తీ చేయలేని స్వరాన్ని కోల్పోయింది.

-- చిరంజీవి

లక్షలాది హృదయాలను తాకిన మధుర స్వరం ఆశా భోంస్లేది. దశాబ్దాలపాటు భారతీయ సినీసంగీతానికి ప్రాణంగా నిలిచారామె. తరతరాలు నిలిచిపోయే జ్ఞాపకాలను అందించి వెళ్లిపోయారు.

-- ఎన్టీఆర్

ఆశా భోంస్లే మరణం కలచివేసింది. ఆమె స్వరం ఎప్పటికీ నిలిచే ఉంటుంది..

-అల్లు అర్జున్

# మహిళా రిజర్వేషన్ల అమలులో భాగస్వాములు కండి

**భవిష్యత్ తరాల పట్ల మన బాధ్యతను చాటుకుందాం**

**పార్లమెంటులోని అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లకూ ప్రధాని మోదీ లేఖ**

**2023లోనే ఆ చట్టం.. 30 నెలల తర్వాత గుర్తొచ్చిందా?**

**నియోజకవర్గాల పునర్విభజన, ఇతర వివరాలపై స్పష్టత లేకుండా.. ఈ చట్టంపై అర్థవంతమైన చర్చ అసాధ్యం**

**డీలిమిటేషన్‌పై చర్చకు ఏప్రిల్ 29 తర్వాత అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయండి.. మోదీకి ఏ మల్లికార్జున ఖర్గే లేఖ**



న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (వార్త వేదిక సూర్య): మహిళా రిజర్వేషన్ల అమలు కోసం చట్ట సవరణను ఆమోదించే చరిత్రాత్మక ఘట్టంలో.. అందరూ ఏకతాటిపైకి వచ్చి భాగస్వాములు కావాలని పార్లమెంటు ఉభయసభల్లోని అన్ని రాజకీయ పక్షాలకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఇది కేవలం ఒక పార్టీకో, వ్యక్తికో సంబంధించిన అంశం కాదని, ఇది మన మహిళా లోకం పట్ల, భవిష్యత్ తరాల పట్ల మన బాధ్యతను చాటుకునే సమయమని అన్నారు. నారీ శక్తిని, 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలను నిజం చేస్తూ పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ల చట్ట సవరణను ఏకతాటిపైకి వచ్చి ఆమోదిస్తారని తాను నమ్ముతున్నానని మోదీ పేర్కొన్నారు. 'నారీ శక్తి వందన్ అధినియం' (మహిళా రిజర్వేషన్ చట్టం) అమలుపై చర్చించేందుకు ఏప్రిల్ 16 నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆయన ఉభయసభలలోని అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లకూ లేఖ రాశారు. ఈ ప్రత్యేక సమావేశాలు భారత ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని ప్రధాని తన లేఖలో ఆకాంక్షించారు. "అభివృద్ధి చెందిన భారత్‌ను ఆవిష్కరించడంలో మహిళల పాత్ర ఎంతో కీలకం. అంతరిక్షం నుంచి క్రీడల వరకూ, సాయుధ దళాల నుంచి స్టార్టప్‌ల వరకూ ప్రతి రంగంలో దేశ ఆడబిడ్డలు తమ సత్తా చాటుతున్నారు. ఇప్పుడు రాజకీయాల్లోనూ వారి ప్రాతినిధ్యం పెరగాల్సిన సమయం వచ్చింది. 2029 లోక్‌సభ, శాసనసభల అసెంబ్లీ ఎన్నికలు మహిళా రిజర్వేషన్లతోనే నిర్వహించడం చాలా ముఖ్యం.

ఇది మన ప్రజాస్వామ్య వ్యవస్థలో కొత్త శక్తిని నింపుతుంది. పాలనలో మహిళల ప్రాతినిధ్యాన్ని నిర్ధారిస్తుంది" అని ప్రధాని పేర్కొన్నారు. 2023లో పార్లమెంట్‌లో అన్ని పార్టీలూ ఏకగ్రీవంగా మహిళా రిజర్వేషన్ల చట్టానికి మద్దతు తెలపడం ఒక చిరస్మరణీయ ఘట్టమని గుర్తుచేశారు. మహిళా కోటా అమలుపై గత కొంతకాలంగా రాజ్యాంగ నిపుణులతో, వివిధ రాజకీయ పక్షాలతో సంప్రదింపులు జరపగా.. ఈ చట్టాన్ని వీలైనంత త్వరగా అమలు చేయాలనే విస్తృత ఏకాభిప్రాయం వ్యక్తమైందని తెలిపారు. మహిళా రి జర్వేషన్ చట్టాన్ని దాని అసలు స్ఫూర్తితో అమలు చేసే సమయం ఆసన్నమైందని స్పష్టంచేశారు. ఇందుకు సహకరించే పార్లమెంటు సభ్యులు ఈ చరిత్రాత్మక ప్రయత్నంలో భాగమైనందుకు ఎల్లప్పుడూ గర్వపడతారని, ఈ అవకాశాన్ని జారిపోనివ్వకూడదని ప్రధాని సూచించారు.

ఇన్నాళ్లూ నిద్ర పోయారా?: ఖర్గే

మహిళా రిజర్వేషన్ల అమలుపై ఏప్రిల్ 16 నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నట్లు ప్రధాని మోదీ ప్రకటించడంపై కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "2023లోనే మహిళా కోటా చట్టం చేసినా 30 నెలల పాటు నిద్రపోయి, ఇప్పుడు ఎన్నికల వేళ రాజకీయ లబ్ధి కోసం హడావుడి చేస్తున్నారా?" అంటూ మోదీకి రాసిన లేఖలో సూటిగా ప్రశ్నించారు.

మహిళా రిజర్వేషన్ల చట్టసవరణతో ముడిపడి ఉన్న డీలిమిటేషన్ అంశంపై చర్చించడానికి.. ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసే ఏప్రిల్ 29 తర్వాత ఎప్పుడైనా అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. మహిళా రిజర్వేషన్ల తక్షణ అమలు పై అందరిలోనూ ఏకాభిప్రాయం ఉందని ప్రధాని తన లేఖలో పేర్కొనడాన్ని ఖర్గే తప్పుబట్టారు. 2023 సెప్టెంబరులో బిల్లు పాసైనప్పుడే.. వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ తరఫున తాను డిమాండ్ చేశానని, అప్పుడు పట్టించుకోకుండా ఇప్పుడు విపక్షాల్ని సంప్రదించకుండానే

ఈ ప్రత్యేక సమావేశాలకు పిలిచారని విమర్శించారు. నియోజకవర్గాల పునర్విభజనపై వివరాలు వెల్లడించకుండానే కేంద్రం తమ సహకారాన్ని కోరుతోందని, పునర్విభజన వివరాలు, ఇతర అంశాలపై స్పష్టత లేకుండా ఈ చట్టంపై పార్లమెంటు సమావేశాలలో అర్థవంతమైన చర్చ అసాధ్యమని ఖర్గే తేల్చిచెప్పారు. రాజకీయ పక్షాలతో సంప్రదింపులు జరిపామని ప్రధాని మోదీ చెప్పడం అసత్యమని విమర్శించారు.

కేవలం రాజకీయ మైలేజీ కోసమే మోదీ సర్కారు తొందరపడుతోందని ఆయన ఆరోపించారు. కాగా, మోదీ ప్రభుత్వం జనాభా లెక్కల సేకరణను అటకెక్కించాలని చూస్తోందని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఆరోపించారు. దేశాన్ని తప్పుదోవ పట్టించే ఎజెండాతో మహిళా రిజర్వేషన్ బిల్లును సవరించాలని ప్రధాని మోదీ భావిస్తున్నారని, ఇది భారీ వంచనేనని ఆదివారం 'ఎక్స్'లో ఆయన ధ్వజమెత్తారు.



## కార్మికుల కష్టాలు తెలిసిన నరేందర్ రెడ్డి కే మద్దతుగా ఉందామని అనుకుంటున్న కార్మికులు

యాదాద్రి భువనగిరి/ఏప్రిల్ 12 /వార్త వేదిక సూర్య :-



బీబీనగర్ మండల కేంద్రంలోని హెచ్ ఎస్ ఐ ఎల్ కంపెనీ గుర్తింపు ఎన్నికలు 18 వ తేదీన జరుగనున్నాయి . ఈ ఎన్నికల్లో కార్మికులను కన్న బిడ్డల లెక్క ప్రేమించే వ్యక్తి కార్మికుల కష్టాలు పూర్తిగా తెలిసిన వ్యక్తి గాదె నరేందర్ రెడ్డి కి మద్దతుగా ఉండి గెలిపించుకోవాలని కార్మిక వర్గం అంటున్న మాటలు ఎప్పుడు కార్మికుల బాగోగుల గురించి తపన పడే గాదె నరేందర్ రెడ్డి ఈ ఎన్నికల్లో బి ఆర్ టి యూ తరుపున బరిలో ఉన్నారు . ఈ ఎన్నికల్లో గాదె నరేందర్ రెడ్డిని గెలిపించుకుంటే మా రాతలు గీతలు మారుతాయని కార్మికులు పూర్తి విశ్వాసంతో ఉన్నారని సమాచారం . గాదె నరేందర్ రెడ్డిని గెలిపించుకుంటే ఉపాధి అవకాశాలు ఎక్కువగా చూపిస్తారని మాకు మా పిల్లలకు కూడా ఒక భరోసా ఇచ్చే మంచి మనసున్న నాయకుడు గాదె నరేందర్ రెడ్డి అని వారు అనుకుంటున్న మాట నిజానికి గాదె నరేందర్ రెడ్డి అనే వ్యక్తి తనని నమ్ముకున్న వ్యక్తుల కోసం నిరంతరం కృషి చేసి గొప్ప గుణం ఆయనలో ఉందని జగమెరిగిన సత్యం . ప్రజా సమస్యలే నా సమస్యలే అని అనుకోని ముందు నడిచే నాయకుడు గాదె నరేందర్ రెడ్డి అని ఆయనకు పేరుంది . కార్మికులతో ఆయనకున్న అనుబంధం మాటల్లో చెప్పలేమని అధికారం కోసం కాదు ఆశయం కోసం పనిచేసే అతి తక్కువ నాయకుల్లో ఒకరు గాదె నరేందర్ రెడ్డి అని వారికి కార్మికుల మద్దతు , యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులు మెండుగా ఉన్నాయి కాబట్టి వారి గెలుపు తథ్యం .

## పాలమూరు బిడ్డ ఉచిత టైలర్ సేవ..

### రెండు వందల డ్రెస్ లు అనాథ ఆశ్రమలకు ఉచితంగా కుట్టిన టైలర్ జల్లి ఉదయ్ కుమార్

జడ్చర్ల/వార్త వేదిక సూర్య :-



జడ్చర్ల పట్టణంలోని ఉదయ్ టైలరింగ్ ఇన్స్టిట్యూట్ వారు జల్లి ఉదయ్ కుమార్ గత రెండు సంవత్సరాల నుంచి తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లోని తల్లిదండ్రులు లేని నిరుపేద దివ్యాంగుల పిల్లలకు సామాజిక సేవలో భాగంగా జీవన భృతిగానున్న కుట్టు మిషన్ తో జీవనం కొనసాగిస్తూ తన వంతు ఆర్థికంగా చేయలేనిది తన వృత్తి పరంగా నయ పైసా తీసుకోకుండా వందలకు పైగా అనాథ ఆశ్రమలకు ఉచితంగా బట్టలు కుట్టిస్తున్న విషయం సోషల్ మీడియా వాట్సాప్ ద్వారా స్పందించిన వస్త్రధాత నరసింహా ఆర్ట్ టిచర్ సామాజిక సేవ భావంతో టైలర్ ఉదయ్ కుమార్ ను సంప్రదించి వస్త్ర దానం చేశారు. ఉదయ్ కుమార్ కుట్టిన దుస్తులను బాదేపల్లి లోని అనూరాగిని ఆశ్రమంలోని ఇరవై ఐదు మంది అనాథ పిల్లలు ఉన్న ఆశ్రమానికి ముఖ్య అతిథిగా రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్,హాజరయ్యారు వారి చేతుల మీదుగా దుస్తులను అందజేశారు. వారు మాట్లాడుతూ నేటి యువత రెడ్ మెడ్ తరం దుస్తులు ధరించడంతో కుట్టు మిషన్ దారులు జీవన మనుగడను కష్టకాలంతో జీవిస్తున్న తరుణంలో ఉదయ్ కుమార్ సేవ భావంతో తన వృత్తి ద్వారా అనాథ పిల్లలకు ఉచితంగా బట్టలు కుట్టి ఇవ్వడం చాలా అభినందనీయం అన్నారు. గౌరవ అతిథిగా జ్ఞాన వికాస భారతి ఫౌండర్ బ్రహ్మచారి హాజరయ్యారు వారు మాట్లాడుతూ గుంబి నీండా ధాన్యం ఉన్న దానం చేయని నేటి సమాజంలో ఉదయ్ కుమార్ కూటికి గడవనీ నీరుపేద టైలర్ గొప్ప మానవీయ సేవతో అనాథ పిల్లలకు ఉచితంగా బట్టలు కుట్టి ఇవ్వడం చాలా గొప్ప సేవ కార్యక్రమం అన్నారు. రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్,జ్ఞాన వికాస భారతి ఫౌండర్ బ్రహ్మచారి టైలర్ ఉదయ్ కుమార్ ను వస్త్రధాత నరసింహ ను అభినందించారు. అనురాగణి నిర్వాహకులు గోపాల కృష్ణ,మోహన్, దత్తు,జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్రశేఖర్, జ్ఞాన వికాస భారతి కార్యదర్శి మల్లస్వామి, కోశాధికారి శ్రీనివాసులు జాయింట్ సెక్రెటరీ జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ ఇంటర్ పరీక్షలలో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థులు







**మోత్కూరు, ఏప్రిల్ 12 (వార్త వేదిక సూర్య);** రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం విడుదల చేసిన ఇంటర్ పరీక్ష ఫలితాలలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఉత్తమ ప్రతిభను కనబరిచి తమ సత్తాను చాటారు. అడ్డగూడూరు మండలంలోని మంగమ్మగూడెం గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ ఎంపీసీ గ్రూప్ చదువుతున్న కాటం శివాని 470 మార్కులకు 452 సుష్మ శ్రీ 470 / 449 రోషన్ నాగసాయి 470/449 డి అర్చన 470 / 422 ఏ అర్చన 470/ 422 ఎం అమృత వర్షిని 470/ 414 మార్కులు సాధించాలని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులతోంపాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# కంఠ మహేశ్వర స్వామి కమిటీ ఎన్నిక



**మోత్కూరు, ఏప్రిల్ 12 (వార్తా వేదిక సూర్య);** మండలంలోని దత్తప్ప గూడెం గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి గ్రామ కమిటీని సర్పంచ్ గుండు యాదగిరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గనగాని రమేష్, ఉపాధ్యక్షులుగా గనగాని కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా బొడిగే రాజు, జాయింట్ సెక్రటరీగా పనస నర్సింహ్మ కోశాధికారిగా గనగాని వెంకట్ ,సలహాదారులుగా గుండు శేఖర్,తండ సైదులు, నోముల కంట్లం, సుధగాని సంతోష్, గుండు రమేష్, యువజన సంఘం కోఆర్డినేటర్ గా గనగాని లింగస్వామి,గౌరవ అధ్యక్షులుగా తండ సంపతయ్య గనగాని మల్లేశం లను ఎన్నుకున్నారు.

# ఇంటర్ ఫలితాలలో లిటిల్ ఫ్లవర్ పూర్వ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడం పట్ల హర్షం



**మోత్కూరు, ఏప్రిల్ 12 ( వార్త వేదిక సూర్య ):** ఇంటర్ ఫలితాలలో స్థానిక లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు బండ కీర్తన, మొగుళ్ళ రేణు శ్రీ, ఎరుకల స్నేహ హైదరాబాద్ నారాయణ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నారు. ఎంపీసీ గ్రూప్ లో చదువుతున్న ఈ ముగ్గురు విద్యార్థులు బండ కీర్తన 470 మార్కులకు (467) రేణుశ్రీ, 470 మార్కులకు (462) స్నేహ 470 మార్కులకు (462) మార్కులు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఓ సత్య నాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల ప్రిన్సిపాల్ సత్యనాథ్ ఆ పాఠశాల ఉపాధ్యాయులు బద్దుల చిట్టిబాబు, మహ్మద్ రఫీ ప్రతాప్, నరసయ్య , రవిచంద్రన్ కృష్ణ హర్షం వ్యక్తం చేశారు. కెజిబీవిలో.... . స్థానిక కస్తూర్బా బాలికల విద్యాలయం ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న 60 మంది విద్యార్థులకు 39 మంది 65%తో పాస్ అయ్యారని ,ద్వితీయ సంవత్సరంలో 45 మంది విద్యార్థులకు 40 మంది 89%తో ఉత్తీర్ణత సాధించారని ఆ పాఠశాల ఎస్ఓ యాదమ్మ ఆదివారం ఒక ప్రకటన తెలిపారు. ఈ పరీక్షల్లో భాగంగా ప్రథమ సంవత్సరంలో ఎంపీహెచ్డబ్ల్యూ చదువుతున్న శ్రీవాణి 500 మార్కులకు 493 సిఇసి ఎం గీతాంజలి 500 మార్కులకు 402 ద్వితీయ సంవత్సరంలో ఎస్ జాహ్నవి వై మార్కులకు 945 సౌమ్య 1000 మాటలకు 863 సాధించారని తెలిపారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను ఆ పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు.

# ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 98% ఉత్తీర్ణత

**మోత్కూరు, ఏప్రిల్ 12 ( వార్తా వేదిక సూర్య):** ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన ఫలితాలల్లో మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 98 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ జి. ప్రభ జస్టిస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో జనరల్ విద్యార్థులు 77 మంది పరీక్షకు హాజరుకాగా 77 మంది ఉత్తీర్ణత సాధించి 100% ఫలితాలను సాధించారని అదేవిధంగా వృత్తి విద్యలో 59 మంది విద్యార్థులకు గాను 56 మంది ఉత్తీర్ణతతో 95% ఫలితాలు సాధించారని అలాగే ప్రథమ సంవత్సరంలో జనరల్ విభాగం నుండి 90మంది పరీక్షకు హాజరు కాగా 77% ఉత్తీర్తతో 80 శాతం ఫలితాలు సాధించగా మృతి విద్యలో 67 మంది పరీక్షకు హాజరు కాగా 51మంది ఉత్తీర్ణలతో 76% ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ వివరించారు ద్వితీయ సంవత్సరం ఆయా గ్రూపులల్లో 900 పైగా మార్కులు సాధించారని ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి పి అభిరామ్ 976/1000, వి ధనుంజయ బీపీసీ 975/1000హెచ్ఈసి ద్వితీయ సంవత్సరం పి శివశంకర్ 949/1000 తీసి ద్వితీయ సంవత్సరం కే భవాని 875/1000 వృత్తి విద్య అకౌంటెన్సీ అండ్ టాక్సేషన్ ఈ చింటూ 920/1000 ఓ ఏ జి ప్రశాంత్ 961/1000 ఎం పి హెచ్ డబ్ల్యు ఈ దీపిక 923/1000 ఎం ఈ జి సాయి శంకర్ రెడ్డి 934/1000 సిజిటి వి చందన 956/1000 సాధించగా ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ నుండి బి సుష్మ శ్రీ 449/470 బీపీసీ నుండి డి కిరణ్ పరిహార్ 401/440, మృతి విద్య ఎం పి హెచ్ డబ్ల్యు ఎం అఖిల 426/500 పోయే కే స్పందన 439/500 అకౌంటెన్సీ అండ్ టాక్సేషన్ బి సిద్ధార్థ 389/500 సాధించినట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు ఈ విద్యా సంవత్సరంలో ద్వితీయ సంవత్సరం విద్యార్థుల్లో 900 కు పైగా మార్కులు సాధించిన విద్యార్థుల్లో అత్యధికులు కేంద్ర మానవ వనరుల శాఖ ఆధ్వర్యంలో 5 సంవత్సరాల పాటు అందించే ఉపకార వేతనానికి ఎంపిక అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

# ఇంటర్ ఫలితాలలో మెరిసిన జనంపల్లి గురుకుల విద్యార్థినులు








**రామన్నపేట ఏప్రిల్ 12(వార్తా వేదిక సూర్య)** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలోని జనంపల్లి బాలికల కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో ప్రవజనం సృష్టించారు. ఇంటర్ సెకండ్ ఇయర్ లో బైపీసీ నుండి టీ వైష్ణవి 987/1000, కే సాయి కీర్తన 979/1000, డి సప్న 978/1000, ఇంటర్ సెకండియర్ బైపీసీలో పి శ్రావ్యా సాగర్ 985/1000, ఎం స్ఫూర్తి 982/1000, ఎం వైష్ణవి 979/1000, ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో కే తపస్వి 468/470, బి అర్చన 467/470, ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపిసి లో ఎన్ భవిత 438/440 ఎన్ ప్రణీత 438/440, బి తేజశ్రీ 438/440 మార్కులు సాధించారని ప్రిన్సిపల్ రాజా ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అధ్యాపక బృందం అభినందించారు.

# కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ఘన విజయం



**- సీఈసీలో 487 మార్కులతో ప్రజ్ఞ రికార్డు**

**హైదరాబాద్ /వార్త వేదిక సూర్య :**తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల్లో కూకట్‌పల్లిలోని నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ముఖ్యంగా సీఈసీ గ్రూపులో కోటంగారి ప్రజ్ఞ తండ్రి కోటంగారి భూమయ్య 500 మార్కులకు గాను 487 మార్కులు సాధించి కాలేజీ ఫస్ట్ ర్యాంకును కైవసం చేసుకున్నారు. ప్రభుత్వ కళాశాల విద్యార్థిని అయి ఉండి, కార్పొరేట్ కాలేజీలకు దీటుగా మార్కులు సాధించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. కేవలం సీఈసీలోనే కాకుండా, మిగతా అన్ని గ్రూపులలో కూడా విద్యార్థులు 100 శాతం ఫలితాలతో సత్తా చాటారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు. అధ్యాపకుల కృషి, విద్యార్థుల పట్టుదల వల్లే ఈ విజయం సాధ్యమైందని ఆయన కొనియాడారు. ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని ఈ ఫలితాలు నిరూపిస్తున్నాయని, ప్రజ్ఞ వంటి విద్యార్థులు ఎందరికో స్ఫూర్తి అని పలువురు అభిప్రాయపడ్డారు.

# పాలమూరు బిడ్డ ఉచిత టైలర్ సేవ

**• రెండు వందల డ్రెస్ లు అనాథ ఆశ్రమలకు**

**ఉచితంగా కుట్టిన టైలర్**

**జల్లి ఉదయ్ కుమార్**



**జడ్చర్ల/ఏప్రిల్ 12 ( వార్తా వేదిక సూర్య ):** జడ్చర్ల పట్టణంలోని ఉదయ్ టైలరింగ్ ఇన్స్టిట్యూట్ వారు జల్లి ఉదయ్ కుమార్ గత రెండు సంవత్సరాల నుంచి తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లోని తల్లిదండ్రులు లేని నిరుపేద దివ్యాంగు ల పిల్లలకు సామాజిక సేవలో భాగ ంగా జీవన భృతిగానున్న కుట్టు మిషన్ తో జీవ నం కొనసాగిస్తూ తన వంతు ఆర్థికంగా చేయలే నిది తన వృత్తి పరంగా నయ పైసా తీసుకోకు ండా వందలకు పైగా అనాథ ఆశ్రమల కు ఉ చితంగా బట్టలు కుట్టిస్తున్న విషయం సోషల్ మీడియా వాట్సాప్ ద్వారా స్పందించిన వస్త్రధాత నరసింహా ఆర్ట్ టిచర్ సామాజిక సేవ భావంతో టైలర్ ఉదయ్ కుమార్ ను సంప్రదించి వస్త్ర దానం చేశారు. ఉదయ్ కుమార్ కుట్టిన దుస్తులను బాదే పల్లి లోని అనూరాగిని ఆశ్రమం లోని ఇరవై ఐదు మంది అనాథ పిల్లలు ఉన్న ఆశ్రమానికి ముఖ్య అతిథిగా రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్, హాజరయ్యా రు వారి చేతుల మీదుగా దుస్తులను అందజే శారు. వారు మాట్లాడుతూ నేటి యువత రెడ్ మెడ్ తరం దుస్తులు ధరించ డంతో కుట్టు మిషన్ దారులు జీవన మనుగడను కష్టకాలంతో జీవిస్తు న్న తరుణంలో ఉదయ్ కుమార్ సేవ భావం తో తన వృత్తి ద్వారా అనాథ పిల్లలకు ఉచితంగా బట్టలు కుట్టి ఇవ్వడం చాలా అభినం దనీయం అన్నారు. గౌరవ అతిథిగా జ్ఞాన వికాస భారతి ఫౌండర్ బ్రహ్మచారి హాజరయ్యారు వారు మా ట్లాడుతూ గుంబి నిండా ధాన్యం ఉన్న దానం చేయని నేటి సమాజంలో ఉదయ్ కుమార్ కూటికి గడవనీ నిరుపేద టైలర్ గొప్ప మానవీ య సేవతో అనాథ పిల్లలకు ఉచితంగా బట్టలు కుట్టి ఇవ్వడం చాలా గొప్ప సేవ కార్యక్ర మం అన్నారు. రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్,జ్ఞాన వికాస భారతి ఫౌండర్ బ్రహ్మచారి టైలర్ ఉదయ్ కుమా ర్ ను వస్త్రధాత నరసింహ ను అభినందిం చా రు. అనురాగణి నిర్వాహకులు గోపాల కృష్ణ, మో హన్, దత్తు,జూనియర్ రెడ్ క్రాస్ సమ న్వయ క ర్త లయన్ అశ్విని చంద్రశేఖర్, జ్ఞాన వికాస భార తి కార్యదర్శి మల్లస్వామి, కోశాధికారిశ్రీనివాసులు జాయింట్ సెక్రెటరీ జయశ్రీ పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ముత్తిరెడ్డిగూడెం వాసి దీక్షిత ప్రభంజనం

**- 990 మార్కులతో మెరిసిన మంచాల దీక్షిత**

**- శుభాకాంక్షలు తెలిపిన గ్రామస్తులు ,బంధువులు, కుటుంబ సభ్యులు**



**మోటకొండూరు, ఏప్రిల్ 12 ( వార్త వేధిక సూర్య ):**తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల్లో మోటకొండూరు మండల పరిధిలోని ముత్తిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన విద్యార్థిని మంచాల దీక్షిత అద్భుత ప్రతిభ కనబరిచారు. హైదరా బాద్‌లోని నారాయణ జూనియర్ కాలేజీ (ఈసీఐఎల్ బ్రాంచ్)లో ఇంటర్మీడియట్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న దీక్షిత, తాజాగా విడుదలైన ఫలితాల్లో 1000 మార్కులకు గాను 990 మార్కులు సాధించి అందరినీ అబ్బురపరిచారు. మంచాల సత్యనారాయణ - వసంత దంపతుల కుమార్తె అయిన దీక్షిత, చిన్నతనం నుండే చదువులో చురుగ్గా ఉండేవారు. నేడు ఇంటర్ ఫలితాల్లో స్టేట్ టాపర్లకు దీటుగా నిలవడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీక్షిత సాధించిన మార్కులు చూస్తే ఆమె ప్రతిభ అర్థమవుతుంది. సంస్కృతంలో 99, ఇంగ్లీష్‌లో 96, గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ విభాగాల్లో దాదాపు పూర్తి మార్కులు సాధించి 'ఏ గ్రేడ్'తో ఉ త్తీర్ణులయ్యారు. తమ కుమార్తె సాధించిన ఈ విజయం వెనుక ఆమె కఠోర శ్రమ, ఉ పాధ్యాయుల ప్రోత్సాహం ఉందని తండ్రి సత్యనారాయణ సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని గ్రామ ప్రముఖులు ఆకాంక్షించారు.

# మానస విద్యా మందిర్‌లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**- 25 ఏళ్ల తర్వాత ఒక్కటైన పూర్వ విద్యార్థులు**




**మోటకొండూరు,ఏప్రిల్ 12 (వార్త వేధిక సూర్య):** పాతికేళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఆ ప్రాంగణం మళ్లీ సందడిగా మారింది. చిన్ననాటి ముచ్చట్లు, తరగతి గది అల్లరి, గురువుల పాఠా లు అన్ని మళ్ళీ నెమరువేసుకునే సమయం వారికి మళ్ళీ ఈ కలయిక రూపంలో వచ్చింది. మండలంలోనీ మానస విద్యా మందిర్ పాఠశా లలో నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం అత్యంత ఉత్సాహంగా సాగింది. 1998-1999 7వ తరగతి బ్యాచ్,2001-2002 పదవ తర గతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థు లందరూ ఆదివారం ఒక చోట చేరి తమ పాత జ్ఞాపకాల ను నెమరువేసుకున్నారు. ఈ సందర్బ ంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను విద్యార్థులు ఘనంగా సన్మానించి, వారి ఆశీ స్సులు తీసుకున్నారు. 25 ఏళ్ల తర్వాత కలుసు కోవడంతో ఒకరినొకరు ఆలింగనం చేసు కుంటూ, యోగక్షేమాలు విచారించు కుంటూ విద్యార్థులు భావోద్వేగానికి లోన య్యారు. ప్రస్తుతం వివిధ హోదాల్లో స్థిరపడి నప్పటికీ, స్కూల్ జ్ఞాపకాల ముందు అందరూ మళ్లీ పిల్లలమైపోయామని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాటి మానస విద్యా మందిర్ ప్రధానోపాధ్యాయులు సామ భూపాల్ రెడ్డి, కరస్పాండెంట్ నిమ్మ శేఖర్ రెడ్డి,ఉ పాధ్యాయులు ఎండీ మదార్ ,నరసింగారావు, శ్రీనాథ్, నిర్మల, లత, బి ఏం అర్ ఎస్ విద్యా సంస్థల చైర్మన్ మల్లారెడ్డి ,పూర్వ విద్యార్థులు రాజు, ప్రభాకర్రెడ్డి, రవి, రాము, వెంకట్, బాలకృష్ణ, సంతోష్, మధుసూదన్ రెడ్డి, విజయ్ కుమార్ గౌడ్, స్నేహలత, సుమలత, సురేఖ, నవనీత, సబిత, రజిత, పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి
సంపుటి : 1 సంచిక : 317
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి
సోమవారం,
ఏప్రిల్ 13, 2026

# ఇంటర్ ఫలితాల్లో మోడల్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం




**వలిగొండ , ఏప్రిల్ 12 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో వలిగొండ మండల పరిధిలోని లోతుకుంట గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్/కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరం ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 97 మందికి గాను 81 మంది ఉత్తీర్ణత సాధించినారు. మొదటి సంవత్సరం విద్యార్థులు 104 మందికి గాను 52 మంది ఉత్తీర్ణత సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ రయిసున్నీసా బేగం తెలియజేశారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో ఎస్.కె మున్నీర్ పాష 988(1000), బైపిసి గ్రూపులో లిఖిత కామిని 986(1000), సీఈసీ గ్రూపులో పి. పావని 944(1000) అదేవిధంగా మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో కె. అక్షిత 441(470), బైపీసీ గ్రూపులో ఎం. శృతి 412 (440), సీఈసీ గ్రూపులో వై ఉష 420 (500)లు అత్యధిక మార్పులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు. వీరిని అధ్యాపక బృందం అభినందించారు.

# కార్మికుల కష్టాలు తెలిసిన నరేందర్ రెడ్డి కే మద్దతుగా ఉందామని అనుకుంటున్న కార్మికులు



**యాదాద్రి భువనగిరి/ఏప్రిల్ 12 /వార్త వేధిక సూర్య :** బీబీనగర్ మండల కేంద్రంలోని హెచ్ ఎస్ ఐ ఎల్ కంపెనీ గుర్తింపు ఎన్నికలు 18 వ తేదీన జరుగనున్నాయి . ఈ ఎన్నికల్లో కార్మికులను కన్న బిడ్డల లెక్క ప్రేమించే వ్యక్తి కార్మికుల కష్టాలు పూర్తిగా తెలిసిన వ్యక్తి గాదె నరేందర్ రెడ్డి కి మద్దతుగా ఉండి గెలిపించుకోవాలని కార్మిక వర్గం అంటున్న మాటలు ఎప్పుడు కార్మికుల బాగోగుల గురించి తపన పడే గాదె నరేందర్ రెడ్డి ఈ ఎన్నికల్లో బి ఆర్ టి యూ తరుపున బరిలో ఉన్నారు . ఈ ఎన్నికల్లో గాదె నరేందర్ రెడ్డిని గెలిపించుకుంటే మా రాతలు గీతలు మారుతాయని కార్మికులు పూర్తి విశ్వాసంతో ఉన్నారని సమాచారం . గాదె నరేందర్ రెడ్డిని గెలిపించుకుంటే ఉపాధి అవకాశాలు ఎక్కువగా చూపిస్తారని మాకు మా పిల్లలకు కూడా ఒక భరోసా ఇచ్చే మంచి మనసున్న నాయకుడు గాదె నరేందర్ రెడ్డి అని వారు అనుకుంటున్న మాట నిజానికి గాదె నరేందర్ రెడ్డి అనే వ్యక్తి తనని నమ్ముకున్న వ్యక్తుల కోసం నిరంతరం కృషి చేసి గొప్ప గుణం ఆయనలో ఉందని జగమెరిగిన సత్యం . ప్రజా సమస్యలే నా సమస్యలే అని అనుకోని ముందు నడిచే నాయకుడు గాదె నరేందర్ రెడ్డి అని ఆయనకు పేరుంది . కార్మికులతో ఆయనకున్న అనుబంధం మాటల్లో చెప్పలేమని అధికారం కోసం కాదు ఆశయం కోసం పనిచేసే అతి తక్కువ నాయకుల్లో ఒకరు గాదె నరేందర్ రెడ్డి అని వారికి కార్మికుల మద్దతు , యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులు మెండుగా ఉన్నాయి కాబట్టి వారి గెలుపు తథ్యం .



# జనగణనకు వేళాయె..

- త్వరలో హౌస్ హోల్డ్ సర్వే
- ఈసారి కాగితం రహిత జనగణన
- స్వీయ నమోదుకు అవకాశం
- వచ్చే ఏడాది రెండో విడత జనగణన
- లిసమాచారం అంత గోప్యమే



**రామన్నపేట ఏప్రిల్ 12 (వార్త వేదిక సూర్య):**
దేశవ్యాప్తంగా 1872 సంవత్సరంలో మొదట ప్రారంభమైన జనాభా గణన అనేది జనాభా, గృహాలు , వాటి భౌగోళిక స్థానానికి సంబంధించిన గణాంకసేకరించడం, విశ్లేషించడం,

సమాచారాన్ని సమీకరించడం, మూల్యాంకనం చేయడం, ప్రచురించడం కోసం

ఉమ్మడి జిల్లా యంత్రాంగం సిద్ధమైంది. 16వ జాతీయ జనాభా గణన (1872 నుండి) , స్వాతంత్ర్యం తర్వాత 8వ జనాభా గణన జరగనుంది. ఈ ఏడాది జరిగే జనాభా గణాంకాలతోనే దేశంలో పార్లమెంటు అసెంబ్లీ స్థానాలను పునర్విభజన చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ప్రస్తుతం జరిగే జనాభా గణన వివరాలు కీలకంగా మారనున్నాయి

## 15 సంవత్సరాల తర్వాత మళ్లీ గణన..

ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి జరగాల్సిన జనాభా గణన 2021లో జనగణన చేపట్టాల్సి ఉన్నా.. కరోనా కారణంగా వాయిదావేశారు. ఈ ఏడాది మే నెలలో జనగణనప్రారంభం కానుంది. ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టుకింద నల్లగొండ జిల్లాలోని తిప్పర్తి మండలంలోని కొన్నిగ్రామాల్లో జనగణన చేసిన విషయం తెలిసిందే. మే నెలలో ఇళ్లకు (హౌస్ హోల్డ్) సంబంధించిన సమాచారం సేకరిస్తారు. 2027 ఫిబ్రవరిలో జనాభా లెక్కలను సేకరిస్తారు.

## మొదట బ్లాక్ ల గుర్తింపు

జిల్లా, మండల, డివిజన్ స్థాయిల్లో జనగణనకోసం చార్జ్ ఆఫీసర్లుగా నియమితులైన తహసీల్దార్లకు ఇప్పటికే శిక్షణ పూర్తయింది. ఉన్నతాధికారులకు అందిన జాబితాకు అనుగుణంగా 800లోపు జనాభాను ఒక బ్లాక్ గా గుర్తించేప్రక్రియను చేపడుతున్నారు. గ్రామం, హ్యాబిటేషన్.రెవెన్యూ విలేజ్ వారీగా జనాభా ఎక్కువగా ఉంటేరెండు, తక్కువగా ఉంటే ఒక బ్లాక్ గా గుర్తిస్తారు. ఒకదాన్ని మరో దాంట్లో కలిపేందుకు అవకాశం లేదు.

ఆరు బ్లాక్ లకు ఒక సూపర్వైజర్

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొదట బ్లాక్ ల ప్రక్రియపూర్తి చేసి ఒక్కో బ్లాక్కు ఎన్యుమరేటర్ ను, ఆరుబ్లాక్ లకు ఒక సూపర్వైజర్ ను నియమిస్తారు. దాంతో పాటు పది శాతం అదనంగా ఎన్యుమరేటర్లనుఉంచుతారు.

### 2011లో ఉమ్మడి జిల్లాలోజనాభా వివరాలు..

మొత్తం జనాభా 34,89,809

పురుషులు 17,59,772

మహిళలు 17,29,037

2011 జనాభా లెక్కల ప్రకారం ఉమ్మడి జిల్లాలో ఇలా. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 34,89,809 జనాభాఉండగా, అది ఇప్పుడు 43 లక్షల వరకు పెరిగి ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు.

నల్లగొండ జిల్లాలో.
.మొత్తం జనాభా 16,18,416
పురుషులు 8,18,306
మహిళలు 8,00,110
లింగ నిష్పత్తి 978: 1000

యాదాద్రి భువనగిరి జిల్లాలో..
మొత్తం జనాభా 7,70,833
మహిళలు. 3,80,341
పురుషులు. 3,90,492

సూర్యాపేట జిల్లాలో.
మొత్తం జనాభా 1099560
పురుషులు 550,974
ఆడవారు 548,586

2011 జనాభా గణనతో పోల్చినప్పుడు ముఖ్యంగాపట్టణాల్లో జనాభా పెరుగుదల నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు



చెబుతున్నారు.

## మొదట హౌస్ హోల్డ్ ప్రక్రియ

జనగణనలో మొదట హౌస్ హోల్డ్ ప్రక్రియను చేపడతారు. మొదట 3 రోజులుఆయా ఇళ్లకు వెళ్లి జియో ట్యాగింగ్ చేస్తారు. 4వ రోజు నుంచి ప్రతి నిర్మాణంలో ఉన్నఇల్లు, పాఠశాల, ఇతర అన్ని రకాల నిర్మాణాల వద్దకు వెళ్లి అది ఇల్లా, పాఠశాల, లేకపోతే ఇతర పరిశ్రమనా అనేది రికార్డుచేస్తారు. ఇల్లు అయితే గోడలు దేనితోకట్టారు,ఫ్లోరింగ్, రూఫ్ ఎలా ఉంది, ఆ ఇంట్లో ఎంతమంది ఉన్నారు, ఇంటి పెద్ద పేరు, పెళ్లి కాని వారెవరైనా ఉన్నారా? అనే విషయాలనురికార్డు చేస్తారు.

## రెండో విడతలో జనగణన

జనాభా లెక్కల సేకరణ వచ్చేఏడాది ఫిబ్రవరిలో ప్రారంభంకానుంది. హౌస్ హోల్డ్ రికార్డులఆధారంగా ఎన్యుమరేటర్లు ఆయాగృహాలకు వెళ్లి ఆ ఇంట్లో అందరిపేర్లను ఆన్లైన్ లో నమోదు చేసుకుంటారు. ఇతర వివరాలను. రికార్డు చేస్తారు. నెల రోజులపాటు ఈ ప్రక్రియాాగనుంది. సొంతంగా వివరాలునమోదు చేసే అవకాశం ఈసారి కాగిత రహిత జనగణన చేపట్టడంతో పాటు (సెల్ఫ్ ఎన్యుమరేషన్కు) అవకాశం స్వీయ నమోదు ప్రక్రియకు కల్పించారు. ఎన్యుమరేటర్లు ఇళ్ల ప్రక్రియనమోదు చేయడంతో పాటు ఇంట్లో ఎంత మంది ఉంటున్నారు,ఆస్తిపాస్తులు, ఆర్థిక పరిస్థితినమోదు చేస్తే అది ఆన్లైన్లోకివెళ్లిపోతుంది. ఎవరైనా సెల్ఫోన్లో జనగణన యాప్ను డౌన్లోడ్చేసుకొని అందులో ఇచ్చిన 34. ప్రశ్నలకు స్వతహాగా. సమాధానాలు ఇవ్వొచ్చు. అలా ఇచ్చుకున్న వారికి ఒక ఐడీ వస్తుంది. జనగణన సందర్భంగా ఎన్యుమరేటరు వారి ఇంటికి వచ్చినప్పుడు వారు ఐడీ నంబర్ చెబితే అవన్నీ సరిగాఉన్నాయా అని తెలుసుకుని ఎన్యుమరేటర్ అప్లోడ్చేస్తారు.

## గోప్యంగా జనగణన సమాచారం.

జనగణన సమాచారమంతా గోప్యంగా ఉంచుతారు. సమాచార హక్కు చట్టం కింద ఎవరు దరఖాస్తు పెట్టినా ఈ సమాచారం ఇవ్వరు. ఈ సమాచారం ఆధారంగానే కేంద్ర ప్రభుత్వం వెనుకబడినప్రాంతాలను గుర్తించి అక్కడ బడ్జెట్ అధికంగాకేటాయిస్తుంది. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులుతదితర ప్రభుత్వ పథకాలకు ఈ లెక్కలను లింకుపెట్టరని అధికారులు చెబుతున్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోతే ఆందోళన



**మోత్కూరు, ఏప్రిల్ 12 ( వార్తా వేదిక సూర్య ):** వరి కోతలు ప్రారంభమై నెల రోజులు కావొస్తున్న మండలంలోని ఇంకా అనేక గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు భీమిడి తిరుమలరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం మండలంలోని ముషిపట్ల, రాగిబావి, దత్తప్పగూడెం, పొడిచేడు గ్రామాలలో కల్లాలను బాజపా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సందర్శించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకెపి కేంద్రాలలోకి ధాన్యం తీసుకొచ్చి నెల రోజులు కావొస్తున్నప్పటికీ ప్రభుత్వం ఆలయాపన చేయడం తగదని అన్నారు.తద్వారా. ఇదే అదునుగా దళారులు, మిల్లర్లు కుమ్మక్కై రైతుల దగ్గర తక్కువ ధరకు కొనుగోలు చేసి ముంచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాజాపా మండల అధ్యక్షులు గుదే మధు-సూదన్ యాదవ్ , జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు లెలెంల బాల నర్సయ్య, గుంటి సతీష్, బండ నర్సింహ్మ , కక్కిరేణి మల్లేష్, నాయిని ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**